నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ద్రౌపది అనే పేరు మా అమ్మానాన్నలు పెట్టింది కాదు: రాష్ట్రపతి ముర్ము

భువనేశ్వర్, జులై 25: ఒడిశా ఆదివాసి మహిళ ద్రౌపది ముర్ము ఇవాళ 15వ రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే మహాభారతంలోని ఫేమస్ ద్రౌపది క్యారెక్టర్ పేరును స్కూల్ టీచర్ తనకు పెట్టినట్లు ఆమె వెల్లడించారు. ఒడియా వీడియో మ్యాగ్జిన్‌కు కొన్నాళ్ల క్రితం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని తెలిపారు. సంతలి సంస్కృతి ప్రకారం తనకు పుతి అనే పేరును పెట్టారని, కానీ ఆ పేరును తన స్కూల్ టీచర్ ద్రౌపదిగా మార్చినట్లు ఆమె గుర్తు చేశారు. ద్రౌపది తన ఒరిజినల్ పేరు కాదు అని, ఆ పేరును టీచర్ పెట్టిందని, మరో జిల్లాకు చెందిన టీచర్ తనకు నామకరణం చేసిందని, ఆమె మయూర్‌బంజ్ జిల్లాకు చెందిన టీచర్ కాదు అని ముర్ము తెలిపారు.మయూర్‌బంజ్ జిల్లాలో ఎక్కువగా ఆదివాసీలే ఉంటారు. అక్కడికి బాలాసోర్, కటక్ నుంచి టీచర్లు వచ్చేవారని, 1960 దశకంలో అలా ఉండేదని ముర్ము అన్నారు. తనకు ఉన్న పాత పేరు తన టీచర్‌కు నచ్చలేదని, తన మంచి కాంక్షించిన ఆమె తన పేరును మార్చినట్లు ముర్ము చెప్పారు. దుర్పది, దొర్పది అని కూడా పేర్లు మారుతూ వచ్చాయన్నారు. సంతలి తెగలో ఎవరైనా అమ్మాయి పుడితే, వాళ్లకు అమ్మమ్మ పేరును పెడుతారని, ఒకవేళ కొడుకు పుడితే వాళ్లకు తాతయ్య పేరు పెడుతారని ముర్ము తెలిపారు. ద్రౌపది ముర్ముకు తాను చదువుకునే రోజుల్లో స్కూలు, కాలేజీ రికార్డ్‌లో తుడు ఇంటిపేరు ఉంది. అయితే బ్యాంక్ ఆఫీసర్ శ్యామ్ చరణ్ ముర్మును పెళ్లి చేసుకున్న తర్వాత ఆమె ఇంటి పేరు ముర్ముగా మారింది.

హైదరాబాద్ మంగళవారం 26-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 288 పేజీలు:6 వెల: రూ.1/-

భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణం



న్యూఢిల్లీ: భారత 15వ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటు సెంటల్ హాల్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ.. ద్రౌపది ముర్ముతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎంపీలు, ద్రౌపతి ముర్ము కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

అంతకుముందు ద్రౌపది ముర్ము.. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీ సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఊరేగింపుతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో కలిసి పార్లమెంటు సెంట్రల్ హాలుకు చేరుకున్నారు. జస్టిస్ ఎన్వీ రమణ.. రాజ్యాంగంలోని ఆర్టికల్-60 ప్రకారం ఆమెతో ప్రమాణం చేయించారు. ఆ వెంటనే సైన్యం 21 సార్లు గాల్లోకి కాల్పులు జరిపి నూతన రాష్ట్రపతికి గౌరవ వందనం సమర్పించింది.

పేదలు తమ కలల్ని నిజం చేసుకోవచ్చు: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ: 15వ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ద్రౌపది ముర్ము ఇవాళ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. అత్యున్నత పదవికి ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాల వేళ రాష్ట్రపతిగా ఎన్నికకావడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. దేశ ప్రజల విశ్వాసం నిలబెట్టుకునేలా పనిచేస్తానన్నారు. దేశంలో మరింత వేగంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పేదలు కూడా తమ కలల్ని నిజం చేసుకోవచ్చు అని తనతో రుజువైందన్నారు. మీ నమ్మకం, మద్దతు బాధ్యతల్ని నిర్వర్తించేందుకు తనకు శక్తినిస్తుందన్నారు. భారత్ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత పుట్టిన తొలి రాష్ట్రపతిని తానే అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఆశయాలకు తగినట్లు అభివృద్ధిలో వేగం పెంచాలన్నారు.

రాష్ట్రపతి పోస్టును చేరుకోవడం తన వ్యక్తిగత ఘనతగా భావించడం లేదని, ఇది భారత్‌లో ఉన్న ప్రతి పేదవాడి అచీవ్‌మెంట్ అని, తాను రాష్ట్రపతిగా నామినేట్ అవ్వడం అంటే, దేశంలో పేదలు కలలు కనవచ్చు అని, వాళ్లు ఆ కలల్ని నిజం చేసుకోవచ్చు అని రుజువైందన్నారు. ఇన్నాళ్లూ అభివృద్ధికి దూరంగా ఉన్న పేదలు, దళితులు, వెనుకబడినవాళ్లు, గిరిజనులు, తనను ఆశాకిరణంగా చూడవచ్చు అన్నారు. తన నామినేషన్ వెనుక పేదల ఆశీస్సులు ఉన్నాయని రాష్ట్రపతి ముర్ము అన్నారు. కోట్లాది మహిళల ఆశలు, ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు.

రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ చైర్‌పర్సన్‌గా దీపికా రెడ్డి



హైదరాబాద్, జులై 25: రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ చైర్‌పర్సన్‌గా దీపికా రెడ్డి నియామకం అయ్యారు. ఆమె రెండేండ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేషనల్ సంగీత నాటక అకాడమీ అవార్డును 2017లో నాటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అందుకున్నారు. 2016లో తెలంగాణ స్టేట్ అవార్డును సీఎం కేసీఆర్ చేతుల మీదుగా దీపికా రెడ్డి అందుకున్నారు. 1965, సెప్టెంబర్ 15న జన్మించిన దీపికారెడ్డి.. నాటక రంగంలో అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం ఆమె కుచిపూడి నాట్యకారిణిగా, కొరియోగ్రాఫర్‌గా కొనసాగుతున్నారు.

రాజకీయాలు వదిలేయాలనిపిస్తోంది : కేంద్ర మంత్రి గడ్కరీ

నాగపూర్, జులై 25: రాజకీయాలను వదిలేయాలన్న ఆలోచనలు అప్పుడప్పుడు వస్తుంటాయని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. రాజకీయాల కన్నా జీవితంలో చూడాల్సింది ఎంతో ఉందని ఆయన అన్నారు. నాగపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు స్వస్తి పలకాలని ఎన్నో సార్లు అనుకున్నానని, కానీ అలా జరగడం లేదన్నారు. సామాజిక కార్యకర్త గిరీశ్ గాంధీ సన్మాన కార్యక్రమంలో గడ్కరీ ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రాజకీయాలంటే సామాజిక మార్పు అని, కానీ ఇప్పుడు అందరూ అధికారం కోసం రాజకీయాలను ఆశ్రయిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ రోజుల్లో రాజకీయాల్లో ప్రతి ఒక్కరూ అధికారం కోసం నూరు శాతం ప్రయత్నిస్తున్నారని, కానీ రాజకీయాలంటే సామాజిక ఆర్థిక సంస్కరణ అని, అందుకే నేటి రాజకీయవేత్తలు విద్య, కళలు సంస్కరణ కోసం పనిచేయాలని ఆయన అన్నారు. రాజకీయం అనే పదాన్ని అర్థం చేసుకోవాలని, అది సమాజ, దేశ సంక్షేమం అని తెలిపారు.

ఆందోళన వద్దు.. గాలి ద్వారా మంకీపాక్స్ సోకదు : ఫీవర్ హాస్పిటల్ సూపరింటెండెంట్

హైదరాబాద్, జులై 25: మంకీపాక్స్ గురించి ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఫీవర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ స్పష్టం చేశారు. లక్షణాలు ఉన్న వ్యక్తికి దగ్గరగా ఉన్న వారికే మంకీపాక్స్ సోకే అవకాశం ఉందన్నారు. గాలి ద్వారా మంకీపాక్స్ సోకదని, పెద్దగా దగ్గినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారానే సోకే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

మంకీపాక్స్ లక్షణాలతో ఆస్పత్రిలో చేరిన బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ శంకర్ వెల్లడించారు. బాధిత వ్యక్తి నుంచి నమూనాలు సేకరించి, పుణెలోని ఎన్ఐవీ ల్యాబ్‌కు పంపించామని చెప్పారు. రేపు సాయంత్రానికి రిపోర్టు వస్తుందన్నారు. ఈ నెల 6వ తేదీన బాధితుడు కువైట్ నుంచి వచ్చాడని తెలిపారు. బాధితుడు నీరసం, జ్వరంతో ఉన్నారు. దీంతో కామారెడ్డిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌కు వెళ్లారు. శరీరంపై ఉన్న దద్దుర్లు మంకీపాక్స్ మాదిరిగా ఉండటంతో ఫీవర్ హాస్పిటల్‌కు వచ్చారని పేర్కొన్నారు. రోగికి దగ్గరగా ఉన్న ఆరుగురిని ఐసోలేషన్‌లో ఉంచామని స్పష్టం చేశారు. మంకీపాక్స్ లక్షణాలతో విదేశాల నుంచి వచ్చిన వారు సమాచారం ఇవ్వాలన్నారు. 6 నుంచి 13 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడుతాయని డాక్టర్ శంకర్ తెలిపారు.

కేరళలో ఆఫ్రికన్ స్వైన్ ఫ్లూ.. 190 పందులను చంపేశారు..

తిరువనంతపురం, జులై 25: కేరళలోని వయనాడ్ జిల్లాలో ఆఫ్రికన్ స్వైన్ ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. స్థానికంగా ఉన్న రెండు పందుల ఫార్మ్‌లో ఆఫ్రికన్ స్వైన్ ఫ్లూ కేసులు నమోదు అయ్యాయి. భోపాల్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూర్టీ యానిమల్ డిసీజెస్ సంస్థలో పందుల నమూనాలను పరీక్షించారు. అయితే పందుల్లో ఆఫ్రికన్ స్వైన్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ కావడంతో.. సుమారు 300 పందుల్ని వధించాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇవాళ 190 పందులను చంపేసి.. పూడ్చి పెట్టారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితి అదుపులో ఉందని వయనాడ్ జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది.

సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శాఖ అప్రమత్తం : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జులై 25: వర్షాలు తగ్గినా సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా ఈ సీజనల్ వ్యాధులు చాలా వరకు తగ్గాయన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా సురక్షిత మంచినీటి సరఫరాతో చాలా వరకు అంటూ వ్యాధులు, సీజనల్ వ్యాధులు కూడా చాలా తగ్గాయని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులపై జిల్లాల కలెక్టర్లతో మంత్రి హరీశ్‌రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఐదేండ్ల క్రితం వర్షాలు తగ్గిన తర్వాత డెంగ్యూ వ్యాధి విజృంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మలేరియా వ్యాధి ప్రబలుతుందని తెలిపారు. మలేరియా, డెంగ్యూ కేసులు పెరగకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నామని, అన్ని జిల్లాల్లో కిట్స్ అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. ప్రతి ఆదివారం హెల్త్ టీమ్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించామని చెప్పారు. నిల్వ ఉన్న నీటి ద్వారా డెంగ్యూ వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రజలందరూ తమ తమ ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్స్‌లో మధ్యాహ్న భోజనం క్వాలిటీ ఉండేలా చూసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

బూస్టర్ డోస్ వేసుకోండి..

బూస్టర్ డోస్ వేసుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నామన్నారు. ప్రజాప్రతిధులు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు.

మంకీపాక్స్‌పై అప్రమత్తంగా ఉన్నాం..

మంకీపాక్స్ వ్యాధి పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కువైట్ నుంచి కామారెడ్డికి వచ్చిన ఇబ్రహీంకు మంకీపాక్స్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ఇబ్రహీం ఫీవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని, అతని నమూనాలను సేకరించి, పుణెలోని ఎన్ఐవీ ల్యాబ్‌కు పంపామని తెలిపారు. ఫీవర్ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

సూర్యాపేటతో సమానంగా మునుగోడు అభివృద్ధి : మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్, జులై 25:సూర్యాపేటతో సరిసమానంగా మునుగోడును తీర్చిదిద్దుతామని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి శాసన సభ్యుడికి వ్యాపకాలు, వ్యాపారాలు ఎక్కువేనని ఆయన ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ పాలనలో ఇలాంటి నేతల ఎదుగుదలతో సరిసమానంగా ఫ్లోరోసిస్ పెరిగిందన్నారు.

పూర్తిగా మండలంగా రూపాంతరం చెందిన గట్టుప్పల్ మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం సోమవారం మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ చేరారు. మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు జెట్పీటీసీ కర్నాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజల్లో ఆదరణ కొల్పయిందన్నారు. మోసకారి పార్టీగా ప్రజల్లో ఆ పార్టీకి గుర్తింపు వచ్చిందన్నారు. ప్రధాని మోదీ పన్నుల ప్రధానిగా ఘనత కెక్కారని ఆయన ఎద్దేవాచేశారు. అందుకే యావత్ తెలంగాణా సమాజం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. గట్టుప్పల్ మండల ఏర్పాటు ప్రజల కల అని,ఆ కలను సాకారం చేసిన నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు పెరిగి మునుగోడు ను కబళించిన ఫ్లోరోసిస్ ను నివారించింది కుడా ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు.

జాతీయ,అంతర్జాతీయ సంస్థలు నిర్వహించిన సర్వేలలో ఫ్లోరోసిస్ కేసు నమోదు కాలేదు అంటే అది ముమ్మాటికీ సీఎం కేసీఆర్ గొప్పతనమేనన్నారు. దాంతో ప్రజల్లో పెరిగిన విశ్వసనీయతకు టీఆర్ఎస్ చేరేందుకు బారులు తీరుతున్న ఉదంతాలే నిదర్శనమన్నారు.

సిక్కుల న్యాయమైన డిమాండ్లను పరిశీలిస్తాం : మంత్రి కొప్పు

హైదరాబాద్, జులై 25: సిక్కుల న్యాయమైన డిమాండ్లను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మాజీ ఐపీఎస్ ఆఫీసర్ తేజ్ దీప్ కౌర్ మీనన్ నాయకత్వంలో పలువురు సిక్కు ప్రముఖులు సచివాలయంలో సోమవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలోని సిక్కులలో చాలా మంది పేదరికంలో ఉన్నారని, ఇతర మైనారిటీలతో పాటు తమకు కూడా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో 44 గురుద్వారాలు ఉండగా వీటికి ఆదాయ వనరులు లేక నిర్వహణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.

వీటి పూజారీలు (గ్రంథి),రాగీస్ (కీర్తన్ సింగర్స్) జీవనోపాధి భారంగా ఉన్నందున, వీరికి ప్రతి నెల 7,500 రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని వినపత్రం అందజేశారు.

మల్లికా రాఘవేందర్ గౌడ్‌ను అభినందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, జులై 25:ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ ? 2022 లో తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారిగా స్ట్రాంగ్ విమెన్‌గా ఎంపికైన మల్లికా రాఘవేందర్ గౌడ్‌ను ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం సమగ్రమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని రాష్ట్రంలో రూపొందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులను, కోచ్ లను ప్రోత్సహిస్తున్నామన్నారు. వచ్చే ఒలింపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులు ఎక్కువ పతకాలు సాధించేలా రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.పవర్ లిఫ్టింగ్ లో గత 5 సంవత్సరాల నుంచినిలకడగా రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెస్తున్న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కు చెందినమల్లికా రాఘవేందర్ గౌడ్ ను అభినందించారు. రాష్ట్ర క్రీడా శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డి, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉన్నారు.

మహాత్మునికి నివాళులర్పించిన ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ, జులై 25: భారతదేశ 15వ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారానికి సర్వ సిద్ధమయింది. సోమవారం ఉదయం 10.15 గంటలకు రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కు చేరుకున్న ద్రౌపది ముర్ము.. మహాత్మునికి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. అటునుంచి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో కలిసి ద్రౌపది ముర్ము పార్లమెంటుకు ఊరేగింపుగా వస్తారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, మంత్రిమండలి సభ్యులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, ఎంపీలు హాజరుకానున్నారు. ప్రమాణం అనంతరం రాష్ట్రపతిగా తొలి ప్రసంగం చేయనున్నారు.

అవినీతి నియంత్రణతో పురోభివృద్ధి వైపు పయనిస్తున్న దేశం: ఉపరాష్ట్రపతి వెంకయ్య

న్యూఢిల్లీ, జులై 25: స్వాతంత్ర్య సమరయోధుల కలలు సాకారం చేయాల్సి ఉందని ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. 'సబ్‌కా ప్రయాస్-సబ్‌కా కర్తవ్య్' నినాదంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. అమృత్ మహోత్సవ్ వేళ మరింత వేగవంతంగా పనిచేయాలని చెప్పారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో భారత 15వ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్య మాట్లాడుతూ.. అవినీతి నియంత్రణతో దేశం పురోభివృద్ధివైపు పయనిస్తున్నదని చెప్పారు.

భారత జవాన్ల శౌర్యానికి నిదర్శనంగా రేపు విజయ్ దివస్ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. జవాన్లు, దేశ ప్రజలందరికీ విజయ్ దివస్ శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి నిరంతరం జరగాల్సిన ప్రక్రియ అని చెప్పారు. స్థిరమైన జీవన విధానం చాలా అవసరమని వెల్లడించారు. అటవీ సంపద, నీటి వనరుల ప్రాధాన్యం గుర్తించాలని, ప్రకృతి సంపదను అందరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని సూచించారు.

రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ముకు ఒక ఫలప్రదమైన పదవీకాలం కావాలని ఆకాంక్షించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 25: రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్మూ పదవీ కాలం ఫలప్రదం కావాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఆమె పదవీ బాధ్యతల ను స్వీకరించడం భారతదేశాని కి, ప్రత్యేకించి పేద ప్రజలకు, ఆదరణ కు నోచుకోనటువంటి వర్గాలు మరియు బలహీన వర్గాల వారికి ఒక చరిత్రాత్మకమైనటువంటి ఘడియ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతి తన పదవీ బాధ్యత ల స్వీకార సందర్భం లో చేసిన ప్రసంగం లో భారతదేశం యొక్క కార్యసాధనల ను గురించి ప్రస్తావించడం తో పాటు గా భారతదేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ను జరుపుకొంటూ ఉన్న కాలం లో దేశం ముందున్న పథాన్ని గురించి చక్కగా దర్శించారని కూడా ఆయన అన్నారు.

"శ్రీమతి ద్రౌపదీ ముర్మూ గారు భారతదేశ రాష్ట్రపతి గా పదవీ ప్రమాణం స్వీకరించడాన్ని యావత్తు దేశ ప్రజలు సగర్వం గా తిలకించారు. ఆమె రాష్ట్రపతి గా పదవీ బాధ్యతల ను స్వీకరించడం భారతదేశాని కి, ప్రత్యేకించి పేదల కు, ఆదరణ కు నోచుకోనటువంటి వర్గాలు మరియు బలహీన వర్గాల వారికి ఒక చరిత్రాత్మకమైనటువంటి ఘడియ అని చెప్పాలి. రాష్ట్రపతి గా ఆమె పదవీ కాలం ఫలప్రదం కావాలి అని నేను కోరుకొంటూ, ఆమెకు శుభాకాంక్షల ను తెలియజేస్తున్నాను."

"రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్మూ గారు పదవీ ప్రమాణాన్ని స్వీకరించిన తరువాత చేసిన ప్రసంగం లో, ఆశ మరియు కరుణల తో కూడిన సందేశాన్ని ఇచ్చారు. భారతదేశం యొక్క కార్య సాధనల ను గురించి ఆమె ప్రముఖం గా ప్రస్తావించారు. అంతేకాక భారతదేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ను జరుపుకొంటున్న కాలం లో దేశం ముందు ఉన్న మార్గం తాలూకు ఒక భవిష్యత్ దృష్టికోణాన్ని కూడా ఆమె ఆవిష్కరించారు." అని పేర్కొన్నారు.

నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తలసాని

హైదరాబాద్, జులై 25: ఆషాఢ బోనాల ఉత్సవాలలో భాగంగా నగరంలో పోచమ్మ తల్లికి పూజలు, ఫలహారం బండ్ల ఊరేగింపులు కొనసాగుతున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గ పరిధి బాగ్ లింగంపల్లి శ్రీరాం నగర్‌లో గల నల్ల పోచమ్మను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ దర్శించుకొని పూజలు చేశారు. అలాగే జాంబాగ్‌లోని రక్త మైసమ్మ అమ్మవారిని దర్శించుకొన్న అనంతరం ఫలహారం బండి ఊరేగింపును మంత్రి తలసాని ప్రారంభించారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ ఆదరణ పొందు పాత్రలు
పేదురమున తపిసంత - యంచిన ఫలితాలు
బూదక శక్తిగ వెలుగుచు
మోదము గలుగించి చెలగె "ముగ్ధాగాడ్సే" !!

(జులై 26 నటి ముగ్ధాగాడ్సే జననం...) -రాధశ్రీ
సెల్: 9494481210

భారత త్రివిధ దళాల ధైర్యసాహసాలకు నిదర్శనం కార్గిల్ యుద్ధ విజయం

(26 జూలై 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా)

1971 ఇండో-పాక్ యుద్ధానంతరం భారతదేశ మిలిటరీ సాయుధ బలగాలు ఎదుర్కొన్న ప్రత్యక్ష పోరును కార్గిల్ యుద్ధంగా పేర్కొంటాం. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతంలోని కార్గిల్-డ్రాస్ సెక్టార్ సరిహద్దు ప్రాంతాల్లో ఇండియా, పాకిస్థాన్‌లు స్థావరాలను ఏర్పరచుకొని తమ తమ భూభాగాలను కాపాడుకోవడం జరుగుతోంది. పాకిస్థాన్ కుయుక్తులు, ఉగ్రమూకల మతిలేని అక్రమ చొరబాటు చేష్టలతో నిత్యం పక్కలో బళ్ళెంలా ఉద్రిక్త వాతావరణాన్ని కల్పిస్తూనే, దేశాన్ని అస్థిర పరిచేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. 1998లో ఇండియా, పాకిస్థాన్‌లు అణుపరీక్షలు చేయడం, సరిహద్దుల్లో శాంతి స్థాపనకు 1999 లాహోర్ డిక్లరేషన్‌లో సంతకాలు చేసినా పరిస్థితులేమీ మెరుగు పడలేదు. 1998-99 శీతాకాలంలో పాకిస్థానీ సాయుధ దళాలు, పాక్ పారామిలటరీ బలగాలు, ఉగ్రవాదులు వాస్తవాదీన రేఖ (లైన్ ఆఫ్ కంట్రోల్, యల్ఓసి) దాటే ప్రయత్నాలు చేయడంతో రెండు దేశాల మధ్య సంక్షోభం ముదిరింది.

కార్గిల్ పోరు:

కాశ్మీరీ సమస్యకు పరిష్కారం కోరుకుంటూ, భారత్‌ను ఇరకాటంలో పెట్టాలనే దుర్బుద్ధితో కాశ్మీర్- లఢక్‌ల మధ్య సంబంధాన్ని తెంచటానికి పాకిస్థాన్ 'ఆపరేషన్ బద్రీ' ఆపరేషన్ పేరుతో విఫలయత్నం చేసింది. ఈ దుశ్చర్యలు కొందరు ఉగ్రవాదులు చేస్తుండవచ్చని భావించిన భారత రక్షణశాఖ కొంత అలసత్వం ప్రదర్శించింది. పాకిస్థానీ సైన్యం భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నదని గుర్తించిన మన రక్షక దళాలు 'ఆపరేషన్ విజయ్ (కార్గిల్ వార్ లేదా కార్గిల్ కాన్ఫ్లిక్ట్)' పేరుతో 2 లక్షల సైన్యాన్ని రంగంలోకి దించడంతో 'కార్గిల్ యుద్ధం' ప్రారంభమైంది. రెండు మాసాల భీకర పోరులో కొంత మంది మన వీరజవానులు ప్రాణత్యాగంతో, 26 జూలై 1999న విజయాన్ని అందించి, 'టైగర్ హిల్'పై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. 03 మే 1999న ప్రారంభమైన 'ఆపరేషన్ సఫేద్ సాగర్' రహస్య కోడ్‌లో జరిగిన కార్గిల్ యుద్ధం 2 నెలల, 3 వారాల, 2 రోజుల్లో దిగ్విజయంగా ముగిసింది. ఈ యుద్ధంలో 4000 వరకు పాక్ సైనికులు/ఉగ్రవాదులు మరణించగా, 1000కి పైగా గాయపడ్డారు. భారత సైన్యంలో 527 మరణించగా, 1,363 మంది గాయపడ్డారు. అతి ఎత్తైన మంచు పర్వతాల్లో అనేక ప్రతికూలతలను తట్టుకొని భారత సైన్యం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంతో భారత త్రివిధ దళాల పోరాట పటిమ ప్రపంచ దేశాలకు అర్థం అయ్యింది.

కార్గిల్ వార్ హీరోస్:

26 జూలై రోజున భరతజాతి 'కార్గిల్ వార్ హీరోస్' సాహసాలను గుర్తు చేసుకుంటూ, ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు దేశభక్తితో ఘన నివాళులు అర్పించడం, క్యాండిల్ ర్యాలీలు నిర్వహించడం, ఇండియా గేట్ అమర్ జవాన్ జ్యోతి వద్ద నివాళులు అర్పించడం, మాజీ సైనికులు/సర్వీస్‌లో ఉన్న జవాన్లను సన్మానించడం దేశవ్యాప్తంగా పవిత్రతతో జరుగుతున్నది. విద్యార్థుల్లో దేశభక్తిని నింపగలిగే కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి. ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని మన రక్షక బలగాలకు కృతజ్ఞతలను సవినయంగా, సగర్వంగా తెలియజేయాలి. అత్యంత ప్రతికూల వాతావరణం, ఎత్తైన మంచు కొండలు, సహజ హిమగిరుల అవరోధాల నడుమ జరిగిన ఈ యుద్ధంలో మన వీర జవాన్లు జాతి కోసం ప్రాణాలర్పించడం మనందరికీ ఆదర్శం కావాలి. భరతమాత స్వేచ్ఛ కోసం ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించగలగడం త్యాగానికే మరో నిర్వచనంగా నిలుస్తున్నది. అమర జవాన్లకు ప్రగాఢ నివాళులు అర్పిస్తూ జై జవాన్, జై కిసాన్ అని దిక్కులు పిక్కటిల్లేలా నినదిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిన మహానాయకుడు కేటీఆర్

- కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు

మహబూబాబాద్, జులై 25 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం బావోజీ తండాలో స్థానిక సర్పంచ్ బానోత్ జమున గోపాల్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిననీ సందర్భంగా ఎంపిపి ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి లతో కలిసి బావోజీ తండా గ్రామపంచాయతీ బిల్డింగ్ నుండి దుర్గమ్మ గుడి వరకు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటడం జరిగింది.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కేటీఆర్ భారతదేశంలో ఐటీ రంగంలో మరియు పరిశ్రమల రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిన మహానాయకుడు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి, తెరాసా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అన్నారు.

మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు మండల అధికారుల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రమేష్ బాబు, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, తెరాసా మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సుదీర్, ఎపిఎం నరేందర్ కుమార్, కార్యదర్శులు పరమేశ్వర్, రవి, వీరన్న, రాజు,ఇజియస్ టెక్నికల్ అసిస్టెంట్లు యాకయ్య, సురేష్, సుమన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, సిసి సుధాకర్, ఎఎన్ఎంలు ,ఆశా వర్కర్లు, విఓఎలు,మహిళలు, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు మృతి... కర్నాటక వాసులుగా గుర్తింపు

అమరావతి, జులై 25: ఓ స్మగ్లింగ్ కేసులో దర్యాప్తు కోసం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన పోలీసు బృందం ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పడంతో ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు దుర్మరణం పాలైనారు. చిత్తూరు జిల్లా పూతపలట్టు నియోజకవర్గం పి. కొత్తకోట సమీపంలో ఆదివారం వేకువజామున జరిగిన ప్రమాదంలో వారు ప్రాణాలు కోల్పోయారు. చిత్తూరు డి.ఎస్.పి. సుధాకర్ రెడ్డి కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రం శివాజీనగర్, ముల్బాగల్‌కు చెందిన ఎస్.ఐలు దీక్షిత్, అవినాష్, పోలీస్ సిబ్బంది శరవణ, బసవ, అనిల్ ఓ స్మగ్లింగ్ కేసు విషయమై తిరుపతికి బయలుదేరారు.

పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై రెండు కార్లలో వస్తూండగా పి. కొత్తకోట రైల్వే బ్రిడ్జి సమీపంలో ఒక కారు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఆ వాహనంలో ప్రయాణిస్తున్న ఎస్ఐ దీక్షిత్, కానిస్టేబుళ్లు శరవణ, బసవ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాలైన అవినాష్, అనిల్‌లను హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి , డీఎస్పీ సుధాకర్ రెడ్డి, సీఐలు చిత్తూరు వెస్ట్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎస్ఐ మనోహర్ పర్యవేక్షించారు. అయితే ఈ ప్రమాదంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండుకార్లలో బయలుదేరిన పోలీసుల్లో ఒక వాహనం ప్రమాదానికి గురైంది. రెండో వాహనంలోని సిబ్బంది ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

గృహ వినియోగ ఖర్చులపై సర్వే నిర్వహించనున్న నేషనల్ స్టాటిస్టికల్ కార్యాలయం..

అమరావతి, జులై 25: దేశ వ్యాప్తంగా పలు సామాజిక ఆర్థిక అంశాలపై సర్వేలు చేపట్టడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అభివృద్ధి పథకాలు, ప్రజల స్థితిగతుల అవగాహన కోసం అవసరమైన సమాచారాన్ని సేకరించేలా కేంద్ర ప్రభుత్వ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (క్షేత్రస్థాయి కార్యక్రమముల విభాగం) సర్వే నిర్వహించనుంది. ఈ సంస్థ చేపట్టే సర్వేలో భాగంగా గృహ వినియోగపు ఖర్చుల సర్వే ఆగష్టు 1వ తేదీ నుంచి ఏడాదిపాటు జరగనున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్. కిరణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేలో ఆహారం, వస్తువులు, వివిధ సేవలపై కుటు-ంబాలు చేసిన ఖర్చుల వివరాలు సేకరించి తద్వారా ప్రజల జీవన ప్రమాణ స్థాయి, సామాజిక వినియోగం, అభివృద్ధి, అసమానతలు తెలిపే గణాంక సూచికలు తయారు చేయడం జరుగుతుందని వెల్లడించారు.

ప్రణాళిక సంఘం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థలు ఈ సర్వే సమాచారాన్ని పేదరిక విస్తృతిని అంచనా వేయడానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆహారం, వస్తువులు, సేవల వినియోగిత, వాటి నిష్పత్తి, తలసరి ఖర్చులు, జీవన ప్రమాణ స్థాయిలు అంచనా వేయడానికి ఉపయోగిస్తారని వివరించారు. ఈ సర్వే కోసం విజయవాడలోని రాజ్ టవర్స్‌లో ఈ నెల 25 నుంచి 27 వరకు 3 రోజుల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణా తరగతులకు ఫీల్డ నుంచి అదనపు డైరెక్టర్ జనరల్ డా. బివాస్ చౌదరి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్. కిరణ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. శిక్షణా తరగతులకు విజయవాడ, కాకినాడ మరియు విశాఖపట్టణం కార్యాలయాల నుంచి సుమారు 80 మంది క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొననున్నారు.

బ్రహ్మకుమారీస్ పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విక్టరి-దినోత్సవం

- కార్గిల్ అమరవీరుల త్యాగం వృధా పోదు
- భారత్ సైన్యం సేవలు ప్రపంచానికే ఆదర్శం
- రాఖీ కట్టి ఆత్మీయత చాటిన-పాల్వంచ బ్రహ్మకుమారి పద్మజ

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (నేటినిజం ప్రతినిధి) :నేడు వీర మరణం పొందిన కార్గిల్ అమరవీరుల సంస్మరణ విక్టరి దినోత్సవం సందర్భంగా 6వ బెటాలియన్ స్పెషల్ పోలీస్ వారితో పాల్వంచ బ్రహ్మ కుమారీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు పద్మజ మాట్లాడుతూ ఇప్పటివరకు పాకిస్తాన్ భారత్ మధ్య నాలుగు సార్లు జరిగిన యుద్ధంలో అత్యున్నతంగా చరిత్రలో అందరిని కలిచి వేసింది. కార్గిల్ యుద్ధం పాకిస్తాన్ భారత భూభాగంలోకి చొచ్చుకొని దొంగతనంగా భారత ప్రాంతాన్ని ఆక్రమించాలనే దురుద్దేశంతో భారత్ సైన్యంపై దాడులు జరిపింది. పాక్ సైన్యం ఆ యుద్ధంలో భారత్ సైన్యం వారిని తరిమి తరిమి కొట్టిన సమయం అది దాదాపు రెండున్నర నెలలు సాగిన ఆ యుద్ధంలో 527 మంది భారత్ సైన్యం 4000 మంది పాకిస్తాన్ సైన్యం ప్రాణాలు కోల్పోయారు. భారత్ సైన్యం సేవలు, ధైర్య సాహసాలను యావత్ దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. పోలీస్ సోదరులు దేశ ప్రజలకు రక్షణగా ఉన్నారు. కాబట్టే నేడు ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవిస్తున్నారని పద్మజ వారిని అభినందించారు.

మీరు కూడా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి అంటే మేడిటేషన్ ద్వారా మాత్రమే సాధ్యం అని అనేక రుగ్మతలను దూరం చేసేది ఒక్క మెడిటేషన్ మాత్రమే, కాబట్టి మీరందరూ తప్పని సరిగా మేడిటేషన్ సాధన ద్వారా మీరు మీ కుటుంబం ఎంతో సంతోషంగా ఉండాలని, తద్వారా దేశానికి మరెంతో సేవలు అందించగలరని

బ్రహ్మకుమారీస్ పాల్వంచ శాఖలో గత 22 సంవత్సరాలుగా ఉచితంగా మెడిటేషన్ నేర్పబడుతుందని ఉదయం, సాయంత్రం, క్లాసులు ఉంటాయని నేర్చుకోవాలనుకునే వారు ఈ ఫోన్ నంబర్ కు 9246777886 కాల్ చేసి వివరాలు తెలుసుకుని ఈ అవకాశం తప్పకుండ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండెంట్‌శ్రీనివాస్ కి, ఇతర అధికారులకు సన్మానం చేసి ఈశ్వరీయ కానుకలు అందజేశారు. మరియు అధికారులందరికీ రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభకాంక్షలు తెలిపారు.

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఒక వ్యక్తి ఒక మొక్క ఒకే విశ్వం అనే ఉద్దేశంతో బ్రహ్మకుమారీస్ కల్పతరూహ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ అవకాశం కల్పించిన కమాండెంట్ రమణరెడ్డి కి అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ కి బ్రహ్మకుమారి పద్మజ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన సోదరులు బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సోదరులు శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మకుమారీల సేవలు ప్రపంచానికే ఆదర్శం, నిస్వార్థమైన సేవలు అందిస్తూ ప్రపంచశాంతి కోసం కృషి చేస్తున్నారు. వారికి కులంతో, మతంతో ఎలాంటి సంబంధం ఉండదు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని వాళ్ళు ఆశిస్తూ ఎందరికో ప్రశాంతమైన జీవితాన్ని అందిస్తున్న బ్రహ్మకుమారీ పద్మజ ఈ చక్కటి కార్యక్రమం మాతో జరుపుకోవడం మా సేవలను గుర్తించి ఇక్కడకు విచ్చేసి ఎంతో ప్రేమతో మాకు మా సిబ్బందికి రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేసి బ్రహ్మకుమారీ పద్మజ ని సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో కమాంటెంట్లు నీతారాం, కాళిదాస్, ఆర్ఐ, జీవీ రామారావు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది మరియు బీకే సభ్యులు స్పందన, కమల, తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ ప్యాలెస్‌ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, జులై 25: ఉప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి సైకిల్ ప్యాలెస్ ను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయిన తరువాత వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎలక్ట్రికల్ వాహనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు.

తక్కువ ధరకు నాణ్యమైన సైకిల్ ను అందుబాటులోకి తేవడం మంచి ఉద్దేశ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేటర్ తూముకుంట్ల ప్రసన్న లక్ష్మీ శ్రీధర్ రెడ్డి, నిర్వాహకులు శ్యామ్ మోహన్, శివరాజ్, శశిధర్, టీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, శివారెడ్డి, బోదు కనకేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకుడు, తెలంగాణ రథ సారథి కేటీఆర్...

-ఈదురు ఐలయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు.

మహబూబాబాద్, జులై 25 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ , స్వీట్స్ పంపిణీ చేశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువతకు దిక్సూచిగా పని చేస్తున్న యువ నాయకుడు, తెలంగాణ రథ సారథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ డపరిశ్రమల శాఖ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని, అంతేకాకుండా వారి నాయకత్వంలో 60 లక్షల సభ్యత్వాలు పూర్తి చేసి దేశంలో నంబర్ వన్ గా టిఆర్ఎస్ పార్టీని నిలిపిన ఘనత కూడా కేటీఆర్ అని తెలిపారు. తదనంతరం వెూత్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండా కు చెందిన గుగులోత్ నరేష్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి సహకారంతో 60 వేల రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ,ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ బానోత్ వెంకన్న,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,కనుకుంట్ల వెంకన్న,మోత్య తండా సర్పంచ్ ధరవత్ భీమా,ఎర్ర వెంకన్న,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి,నునావత్ బాలు,నిమ్మల శ్రీనివాస్,మద్దెల ఆంజనేయులు,మోత్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా దస్రు,మండల ఎస్సి సెల్ కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్, నాయకులు చిలుక సంజీవ, ధర్మారపు బోనం యాకయ్య,చిలుక వెంకటయ్య,మోత్య తండా ఉప సర్పంచ్ గుగులోత్ రవి,యూత్ నాయకులు కూతురు అనుదీప్, పాలకేంద్రం మేనేజర్ బారి వెంకట నారాయణ, మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, పార్టీ ఆఫీస్ ఇంచార్జిలు చిలుక టైటస్,రాంపాక మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

పవర్ లిఫ్టర్ మల్లికకు ఎంపీ రంజిత్ రెడ్డి రూ.2లక్షల ఆర్థిక సహాయం

రంగారెడ్డి, జులై 25: రాజేంద్ర నగర్ నియోజకవర్గం, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లికి చెందిన పవర్ లిఫ్టర్ క్రీడాకారిణి మల్లికా రాఘవేంద్ర గౌడ్ కు చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి చేయూతనిచ్చారు. మల్లికకు రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.ఇటీవల కేరళలోని కోయంబత్తూర్ లో జరిగిన ఏషియన్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకున్న మల్లికా రాఘవేంద్ర గౌడ్ ను సోమవారం తన ఇంటివద్ద ఘనంగా సన్మానించారు. ఎంపీ రంజిత్ రెడ్డి త్వరలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో చిరుతల సంచారం

సిద్దిపేట,జులై 25: తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లాలో రెండు చిరుత పులులు సంచరిస్తున్నాయి. జిల్లాలోని అక్కన్నపేట మండలంలో చిరుతలు సంచరిస్తున్నాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ధర్మారం దగ్గర రెండు చిరుతలు సంచరిస్తన్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. చిరుతల సంచారంతో ధర్మారం, కొండరాజుపల్లి గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధికి మంత్రి జయరాం విరాళం

అమరావతి, జులై 25: అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం కోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం లక్ష రూపాయలు విరాళం అందించారు. ఆలూరు పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టణం నందు నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆలయ కమిటీ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, జడ్పీటీసీ ఏరూర్ శేఖర్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుల విష్ణు, గురుస్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్స్‌పై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు

అమరావతి, జులై 25 హాస్టల్స్ పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈరోజు దాడులు నిర్వహించడం జరిగిందని తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ ఆదేశాల మేరకు దాడులు చేయడం జరిగిందని వివరించారు.

రెండు జిల్లాల వ్యాప్తంగా నాలుగు బృందాలుగా విడిపోయి తిరుపతి, చిత్తూరు జిల్లాలోని వివిధ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థుల వసతి సౌకర్యాల నిర్వహణ, నిధుల వినియోగం, ఆరోగ్యం, ఆహార విషయాలపై ఆరా తీయడం జరిగిందన్నారు. ఇక నుంచి ఈ దాడులు నిరంతరం కొనసాగుతూ ఉంటాయన్నారు. నిర్లక్ష్యం చేసేటువంటి అధికారులపై సంబంధిత అధికారులకు నివేదిక పంపనున్నట్లు పేర్కొన్నారు.

రాళ్లపాడుకు వెలిగొండ నీళ్లు.. 1.17 టీఎంసీలు కేటాయించిన ప్రభుత్వం

అమరావతి, జులై 25: రాళ్లపాడు ప్రాజెక్టుకు కృష్ణా జలాలు అందనున్నాయి. వెలిగొండ నుంచి 1.17 టీ-ఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమశిల ఉత్తర కాలువ ద్వారా రాళ్లపాడుకు చేరుతున్న 1.5 టీఎంసీల పెన్నా జలాలకు ఇపుడు కృష్ణా నీళ్ళు తోడవుతున్నాయి. పెన్నా, కృష్ణా జలాలు కలుపుకుని మొత్తం 2.67 టీఎంసీల నీరు రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరనుంది. 1.17 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించటమే కాకుండా ఆయకట్టు పరిధి పెరిగేలా ఎడమకాలువను పొడిగించేందుకు ప్రభుత్వం రూ 27 కోట్లను కేటాయించింది. 1.1 టీఎంసీల నీటి నిల్వ సామర్థంతో వర్షాధార ప్రాజెక్టుగా నిర్మించిన రాళ్ళపాడు కుడి, ఎడమ కాల్వల కింద గతంలో ప్రకాశం జిల్లా పరిధిలో ఉండి జిల్లాల పునర్విభజన అనంతరం నెల్లూరులో కలిసిన లింగసముద్రం, గుడ్లూరు, వలేటివారిపాలెంతో పాటు నెల్లూరు జిల్లాలోనే కలిసి ఉన్న కొండాపురం మండలాల్లో అధికారికంగా, అనధికారికంగా 20 నుంచి 25 వేల ఎకరాల ఆయకట్టు ఉంది.

వెలిగొండ జలాలు వచ్చిన అనంతరం ఆయకట్టు- 40 వేల ఎకరాలకు పెరుగుతుందని అంచనా. సుమారు 30 గ్రామాలు తాగునీటి కోసం ఈ ప్రాజెక్టు మీదే ఆధారపడతాయి. వర్షాధార ప్రాజెక్టుగా నిర్మించటం వరుణుడు పూర్తిస్థాయిలో కరుణిస్తే తప్ప జలాశయం నిండే పరిస్థితులు లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు కింద సాగు, తాగునీటి కొరత ఎదుర్కొంటు-న్న వారి విజ్ఞప్తుల మేరకు సోమశిల నుంచి గతంలో 1.5 టీఎంసీల పెన్నా జలాలను కేటాయించటంతో కొంత ఊరట కలిగింది. ఇపుడు కృష్ణా జిలాలను కేటాయించటంతో రైతులతో పాటు- తాగునీటి కోసం ప్రాజెక్టుపై ఆధారపడిన సుమారు 30 గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో టెండర్లు..

వెలిగొండ నుంచి రాళ్లపాడుకు నీటిని తరలించే పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. వెలిగొండ నుంచి ఉదయగిరికి నీటిని తరలించే ఈస్ట్రన్ మెయిన్ కెనాల్ ద్వారా రాళ్లపాడుకు నీటిని తరలించాలనేది ప్రతిపాదన. మెయిన్ కెనాల్ కూ, రాళ్లపాడుకు మధ్య దూరం 57 కిలోమీటర్లు ఉండగా కేవలం 4 కిలోమీటర్ల కాల్వ తవ్వటం ద్వారా నీటిని తరలించే అవకాశం ఉంది..ఉప్పువాగు నుంచి నక్కలగండి చెరువుకూ..అక్కడ నుంచి మన్నేరు ద్వారా నీటిని మళ్లించి రాళ్లపాడుకు తరలించాలని జలవనరుల శాఖ అధికారుల ప్రణాళిక సిద్ధం చేశారు.ఈమేరకు త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు.

పార్టీ కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి

మహబూబాబాద్, జులై 25 (నేటినిజం ప్రతినిధి): తాడూర్ మండలంలోని యాదిరెడ్డిపల్లి గ్రామానికీ చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు అంతటి ధనరాజ్ నిన్న సాయంత్రం గుండెపోటుతో మరణించారు. ఆయన పార్థివ దేహానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేగాకుండా అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధనరాజ్ మరణ వార్త విని షాక్ కు గురయ్యానని తెలిపారు. మంచి అప్తుడిని, గొప్ప మనసున్న ధనరాజ్ అన్నను కోల్పోయినందుకు చాలా బాధగా ఉందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కోసం చాలా కృషి చేశారని కొనియాడారు. టీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

హైదరాబాద్, జులై 25: కార్యకర్తలు అంకితభావంతో పనిచేసినప్పుడే పార్టీలో మంచి గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే మురా గోపాల్ అన్నారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖా మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకల సందర్భంగా టీఆర్ఎస్ నాయకుడు డి. శివముదిరాజ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ చౌరస్తాలో పేదలు, జీహెచ్ఎంసీ కార్మికులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రాజా దీన్ దయాళ్‌రెడ్డి, సోమసుందరం, బల్లా ప్రశాంత్, రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి కేటీ రామారావు జన్మదిన వేడుకలను ఆదివారం జేఏసీ అధ్యక్షుడు పులిగారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకున్నా రు. అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. బీసీ కమిషన్ సభ్యుడు సీహెచ్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో టీఆర్ఎస్ శ్రేణు లు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్కిగుట్టలో టీఆర్ఎస్ నేత టీ సోమసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్ఎస్ యూత్ విభాగం నేత ముఠా జయసింహ పాల్గొని కేటీఆర్ జన్మదిన కేక్ కట్ చేశారు. రాంనగర్ ఈ సేవా వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని కేక్ కట్ చేశారు. నేత శ్రీనివాస్, సయ్యద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నే దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెంకటకృష్ణ టీఆర్ఎస్ పార్టీ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, తెలంగాణ హౌస్‌ఫెడ్ డైరెక్టర్ ఎ.కిషన్ రావు, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, రమేశ్‌రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

నాయకుడు కందూరి కృష్ణ ఆధ్వర్యంలో కేటీఆర్‌ఆర్ జన్మదినం సందర్భంగా చిక్కడపల్లిలో పేదలకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా హాజరయ్యారు.

డివిజన్‌లోని సహారాబేకరి వద్ద టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్ ఆధ్వర్యంలో కేటీఆర్‌ఆర్ జన్మదినం సందర్భంగా పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఠా జయసింహ, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, గుండు జగదీశ్ బాబు, మారిశెట్టి నర్సింగ్ రావు, గడ్డమీది శ్రీనివాస్, రాజ్‌కుమార్, ప్రేమ్, సంతోష్, జి.వెంకటేశ్, నవీన్ యాదవ్, పాశం రవి, శ్రీధర్‌రెడ్డి, విట్టల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణ కేసులో ఛేదనలో సిసి కెమెరా కీలకపాత్ర పోషిస్తాయి -జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జులై 25 (నేటినిజం ప్రతినిధి): నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయి:జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు .సోమవారం వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్జనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 06 సీసీ కెమెరాలను ప్రజాప్రతినిధులతో గ్రామస్తులతో కలసి జిల్లా ఎస్పీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఅన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనిసూచించారు.సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చని చెప్పారు.టి ఫైబర్ ద్వారా కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మరియు అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యక్రమంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ కి అనుసంధానం చేయడం జరుగుతుంది దీని ద్వారా ఎక్కడైనా ట్రాఫిక్ వాయిలెన్స్ చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండే జరిమానాలు విధించడం, ఏదయినా గ్రామం లో, పట్టణంలో ఎల్ అండ్ ఓ , ట్రాఫిక్ సమస్యతలెత్తిన,వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడం ద్వారా సమస్య ను పరిష్కరించడం జరుగుతుందని అని అన్నారు..అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు..వీర్నపల్లి మండల పరిధిలో అన్ని గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు

రాధారపు సత్యం తన కూతురు మేఘన పుట్టినరోజు సందర్భంగా గర్జనపల్లి గ్రామంలో 6 సీసీ కెమెరాల ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి తన కూతురికి పుట్టిన రోజు శుభాకాంక్షలుతెలియజేశారు..×

ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్, తోటఆగయ్య,సి.ఐ మోగిలి,ఎస్.ఐలు శేఖర్, రవి కుమార్,,సర్పంచ్ కరుణరంజిత్, వీర్నపల్లి జెడ్పిటిసి కళావతి, ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి లక్ష్మణ్ రావు, ఉప సర్పంచ్ రామస్వామి, వైస్ ఎంపీపీ హేమ, రైతుబంధు అధ్యక్షులు ఎడ్ల సాగర్,కొండ రమేష్, కృష్ణారెడ్డి, రాధారపు సత్యం, చిదుగు గోవర్ధన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మత్స్య సహకార సంఘాల అభివృద్ధి పాత్ర అనే అంశంపై వెబినార్ నిర్వహించిన మత్స్యశాఖ

న్యూఢిల్లీ, జులై 25: మత్స్య సహకార సంఘాల అభివృద్ధి, అభివృద్ధిలో వాటి పాత్ర అనే అంశంపై మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2022 జూలై 22 (శుక్రవారం) వెబినార్ జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మత్స్య శాఖ వెబినార్ నిర్వహించింది. మత్స్య శాఖ నిర్వహించిన వెబినార్ లలో ఇది 14 వది.

కేంద్ర మత్స్య శాఖ కార్యదర్శి శ్రీ జతీంద్ర నాథ్ స్వైన్ అధ్యక్షతన వెబినార్ జరిగింది. కార్యక్రమంలో మత్స్య శాఖ సంయుక్త కార్యదర్శి (ఇన్ ల్యాండ్ ఫిషరీస్), సంయుక్త కార్యదర్శి (మెరైన్ ఫిషరీస్) డాక్టర్. జె.బాలాజీ మత్స్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మత్స్యకారుల అభివృద్ధిలో మత్స్య సహకార సంఘాలు పోషించడానికి గల అవకాశాలను చర్చించి, ప్రణాళిక రూపొందించేందుకు ఈ వెబినార్ జరిగింది. మత్స్య రంగం సంపూర్ణ, సమగ్ర అభివృద్ధి సాధించి, మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపర్చేందుకు అమలు చేయాల్సిన కార్యక్రమాన్ని వెబినార్ చర్చించింది. వివిధ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన మత్స్యశాఖ అధికారులు, మత్స్య రంగ నిపుణులు, మత్స్యకారులు,చేపల పెంపకం దారులు, పారిశ్రామికవేత్తలు, మత్స్యకార సహకార సంఘాల సభ్యులు , వ్యవసాయ, వెటర్నరీ మరియు ఫిషరీస్ విశ్వవిద్యాలయాల సిబ్బంది, మత్స్య సహకార అధికారులు, శాస్త్రవేత్తలతో సహా 100 మందికి పైగా వెబినార్ లో పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మత్స్య శాఖ కార్యదర్శి శ్రీ జతీంద్ర నాథ్ స్వైన్ దేశంలో మత్స్య రంగ ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుతున్నదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని చిన్న తరహా మత్స్యకారులకు సంస్థాగతంగా రుణ పరపతి, నాణ్యమైన ముడిపదార్థాలు, రవాణా తదితర సౌకర్యాలు లభించేలా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు రూపొందించిందని అన్నారు.

దేశంలో మత్స్యకార సహకార సంఘాల ప్రాధాన్యతను మత్స్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సాగర్ మెహ్రా వివరించారు. దేశంలో మత్స్యకార సహకార సంఘాలను మరింత వ్యవస్థీకరించవలసి ఉందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మత్స్య రంగం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని అయన చెప్పారు. మరింత అభివృద్ధి సాధించేందుకు పాడి పరిశ్రమ, వ్యవసాయ రంగాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను ఈ రంగంలో అమలు చేయాలని ఆయన అన్నారు.పాడి పరిశ్రమ, వ్యవసాయ రంగాల్లో బలంగా ఉన్న సహకార విధానం మత్స్య రంగంలో కూడా అమలు జరగాలన్నారు.

720 మత్స్య ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ప్రతిపాదించారు. వీటిలో 135 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలని ప్రతిపాదించడం జరిగింది. మొత్తం 720 సంఘాలలో 500 సంఘాలను ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద, మిగిలిన 220 సంఘాలను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రారంభించాలని నిర్ణయించారు. ఎన్సీడీసీ, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ సహకారంతో ఇప్పటికే మత్స్యశాఖ 47.80 కోట్ల రూపాయలను సమీకరించి 90కి పైగా సంఘాలను ప్రారంభించింది.

మత్స్య రంగంలో అభివృద్ధి సాధించి పోటీతత్వాన్ని అలవరచడానికి మత్స్య ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ప్రతిపాదించారు. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రోత్సహించి, నూతనంగా సహకార సంఘాలను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించాల్సి ఉంటుంది. సంఘం ప్రారంభమైన రోజు నుంచి అభివృద్ధి సాధించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, సభ్యుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు అవసరమైన సహాయ సహకారం అందిస్తాయి. మత్స్యకారులు ఆర్థికంగా పురోభివృద్ధి చూసేందుకు మత్స్య రంగం ద్వారా వారు సుస్థిర ఆదాయం పొంది. సామాజిక –ఆర్థిక పురోభివృద్ధిని సాధించేలా చేయాలన్న లక్ష్యంతో పథకం అమలు జరుగుతుంది.

వెబినార్ కు నిపుణులుగా హాజరైన ఎన్సీపీ డైరెక్టర్ జనరల్ శ్రీ సందీప్ కుమార్ నాయక్, పాట్నా ఆటో రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్.కె.పీ రాజన్, తమిళనాడు ఫిషరీస్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. నూర్జహాన్ బీవీ మరియు ఉనా హెచ్‌పి అగ్రిఆర్గానిక్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీ అనిల్ రాణా మత్స్య రంగ అభివృద్ధికి అమలు చేయాల్సిన చర్యలను వివరించారు. వెబినార్ లో పాల్గొన్న వారు వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు నిపుణులు సమాధానం ఇచ్చారు.

స్వాతంత్రసమరయోధులు లోకమాన్యతిలక్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జులై 25: స్వాతంత్ర సమరయోధులు లోకమాన్య తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకు సంబంధించి మన్ కీ బాత్ లో వారు లోకమాన్య తిలక్, చంద్రశేఖర్ ఆజాద్‌ల గురించి కొద్ది సంవత్సరాల క్రితం ప్రస్తావించిన దానిని షేర్‌చేశారు.తన ముంబాయి సందర్శనకు సంబంధించిన ఫోటోలను కూడా వారుషేర్‌చేశారు. లోక్ మాన్యతిలక్ తో సన్నిహిత సంబంధం కలిగిన లోక్‌మాన్య సేవా సంఘ్‌ను ప్రధానమంత్రి గతంలో సందర్శించారు.

భరత మాత మహోన్నత ముద్దుబిడ్డలైన లోకమాన్యతిలక్, చంద్రశేఖర ఆజాద్‌లకు వారి జయంతి సందర్భంగా శిరసువంచి వారికి నమస్కరిస్తున్నాను. ఈ ఇరువురు మహా నాయకులు ధైర్యసాహసాలకు, దేశభక్తికి శిఖరసమానులు. వారి గురించి కొద్ది సంవత్సరాల క్రితం నేను మన్ కీ బాత్ ప్రసంగంలో మాట్లాడిన దానిని ఈ సందర్భంగా మీకు షేర్ చేస్తున్నాను.

లోకమాన్య తిలక్ మనకందించిన గొప్ప వారసత్వాలలో ఒకటి, పెద్ద ఎత్తున జరిగే గణేష్ ఉత్సవాలు. ఇది ప్రజలలో సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించింది. నా ముంబై పర్యటన సందర్భంగా నేను లోక మాన్య తిలక్ తో సన్నిహిత అనుబంధం ఉన్న లోకమాన్య సేవా సంఘ్‌ను సందర్శించాను, అని ప్రధానమంత్రి తమ సందేశంలో పేర్కొన్నారు.

ముగ్గురు జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు : కలెక్టర్

శ్రీకాకుళం, జులై 25: సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు నిర్వహించిన స్పందనలో అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత ఉన్నారు. స్పందన కార్యక్రమంకు హాజరు కాని డ్వామా పీడీ, మత్స్య శాఖ జేడీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. రీ ఓపెన్, బియాండ్ ఎస్ఎల్ఎ లో పెండింగ్ లో లేకుండా చేయాలన్నారు. 65 రీ ఓపెన్ లో ఉన్నాయని, ఇందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపాల్టీ, సమగ్ర శిక్ష, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎక్సైజ్, పోలీసు శాఖ, తదితర శాఖలలో పెండింగ్ ఉన్నాయని, వాటిని తక్షణమే పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.

స్పందన పోర్టల్ లో పెండింగ్ లో ఏమీ లేవని, ఈ విధంగానే కొనసాగించాలన్నారు. విద్యాశాఖ, సమగ్ర శిక్ష, గురుకులాలకు సంబంధించి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్, తదితర శాఖల నమన్యలపై 379 అర్జీలు స్వీకరించారన్నారు. అర్జీల స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, డీఆర్డీఏ పీడీ శాంతి శ్రీ పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యూపీలో ఘోర ప్రమాదం.. ఎనిమిది మంది దుర్మరణం

లక్నో, జులై 25: ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం బారాబంకి జిల్లాలోని నరేంద్రపుర మద్రహా వద్ద పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై రెండు స్లీపర్ కోచ్ బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఎనిమిది మంది అక్కడికక్కడే మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను సమీపంలోని దవాఖానకు తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.రెండు బస్సులు బీహార్ నుంచి ఢిల్లీ వెళ్తున్నాయని తెలిపారు. ఒక బస్సును మరో బస్సు ఓవర్ టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నదని చెప్పారు. ప్రమాద ధాటికి బస్సు ఎడమ భాగం మొత్తం ధ్వంసంమయింది. ఈ ఘనటపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

శ్రీ కోదండరామాలయంలో వైభవంగా పవిత్రోత్సవాలు

తిరుపతి, జులై 25: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక జరిగే దోషాల నివృత్తికి ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. మొదటిరోజు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల సేవ, సహస్రనామార్చన నిర్వహించారు. మధ్యాహ్నం సీతారామ నవేత లక్ష్మణస్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు.

సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో దుర్గరాజు, ఆలయ ప్రధాన అర్చకులు ఆనందకుమార్ దీక్షితులు, సూపరింటెండెంట్ రమేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన మండలంగా ఇనుగుర్తి.. వద్దిరాజు విజ్ఞప్తితో ఆదేశాలు జారీ చేసిన సీఎం కేసీఆర్

మహబూబాబాద్, జులై 25 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లాలోని చారిత్రక ప్రాధాన్యం ఉన్న 'ఇనుగుర్తి'ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఇనుగుర్తిని మండలం చేయాలని చాలా కాలంగా అక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇనుగుర్తిని మండలంగా ఏర్పాటు చేయడానికి ఉన్నఅర్హతలు.. చారిత్రక నేపథ్యాన్ని.. ఆ గ్రామానికి చెందిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ ను కలిసి వివరించారు.

ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎంపీ ఎమ్మెల్యేలను సోమవారం సీఎం కేసీఆర్ ప్రగతి భవన్ కు పిలిపించుకుని దీనిపై చర్చించారు.

అక్కడి ప్రజలు, ప్రజా ప్రతినిధుల దీర్ఘకాలిక కోరిక మేరకు ముఖ్యమంత్రి ఇనుగుర్తిని మండలంగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ను సీఎం కేసీఆర్ ఆదేశించారు.

కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి రూ.5కోట్ల విరాళం అందజేసిన ఏపీఎండీసీ



అమరావతి, జులై 25: గోదావరి వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రూ.5 కోట్ల విరాళం ప్రకటించింది. విరాళానికి సంబంధించిన చెక్‌ను ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌కు గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ విషయాన్ని కూ యాప్ ద్వారా తెలిపారు.

కృష్ణమ్మ పరుగులు.. శ్రీశైల జలాశయం నుంచి కొనసాగుతున్న నీటి విడుదల



అమరావతి, జులై 25: శ్రీశైల జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది డ్యాం నిండుకుండను తలపిస్తోంది. దీంతో ఎగువ నుంచి వచ్చిన వరద నీటిని వచ్చినట్లుగా దిగువకు వదులుతున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీశైలం జలాశయం 882 అడుగులుగా ఉండగా, జలాశయానికి చెందిన ఒక గేటును పది అడుగుల మేర పైకి ఎత్తి దిగువన సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీశైలం డ్యాంకు ఎగువ జూరాల నుంచి 31,213 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది . ఇక సుంకేసుల బ్యారేజ్ నుంచి 16544 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది . సాయంత్రం అందిన సమాచారం మేరకు శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి మట్టం 885 అడుగులకు గాను, ప్రస్తుత నీటి మట్టం 882.10 అడుగులుగా ఉంది. ఇక జలాశయంలో 215 టిఎంసిల నీటి నిల్వలకు గాను, 199.7354 టిఎంసిలు నిల్వ ఉన్నాయి. ఇక జలాశయానికి 47757 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉండగా, జలాశయానికి చెందిన ఓ స్పిల్‌వే గేటు ద్వారా 26744 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.

దీంతో విడుదలైన నీరు పరవళ్లు తొక్కుతూ దిగువన సాగర్‌కు వె?దుతోంది. ఇదే సమయంలో డ్యాం నుంచి ఏపి వపర్‌హౌజ్‌కు 27150 క్యూసెక్కులు, తెలంగాణకు చెందిన ఎడమ విద్యుత్ కేంద్రం నుంచి 31784 క్యూసెక్కులు, కల్వకుర్తి కి 800, మల్యాల నుంచి హంద్రీనీవాకు 1013, పోతిరెడ్డిపాడుకు 17 వేల క్యూసెక్కుల చొప్పున డ్యాం నుంచి మొత్తం 1,04,521 క్యూసెక్కులు విడువలవుతోంది. ఇదే సమయంలో శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్‌కు అందిస్తూ గడిచిన 24 గంటల్లో 12.313 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లుగా సమాచారం.

కాంగ్రెస్ నేత సూర్జేవాలాకు ఎదురుదెబ్బ.. ఆ పిటిషన్ విచారణకు 'సుప్రీం' నో

న్యూఢిల్లీ, జులై 25: కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆధార్ కార్డు ? ఓటర్ ఐడీ కార్డు అనుసంధానికి సంబంధించిన కేసులో సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డుతో ఓటర్ ఐడీని అనుసంధానం చేసేందుకు ఎన్నికలచట్ట సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఓటర్ ఐడీని ఆధార్‌తో అనుసంధానం చేయడం పౌరుల గోప్యత ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమేనని, రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్లో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించిన కోర్టు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని చెప్పింది. దీంతో ఆయన తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఆధార్ పౌరసత్వానికి రుజువు కాదని, అయితే ఓటర్ ఐడీకార్డు పౌరసత్వ హక్కును ఇస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డ్ డేటాతో ఆధార్ డేటాను లింక్ చేయడంతో ఓటర్ల వ్యక్తిగత డేటా చట్టబద్ధమైన అథారిటీకి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

ఏపీలో రానున్న రెండు రోజుల్లో వర్షాలు

విజయవాడ, జులై 25 ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. నాలుగైదు రోజులుగా ఉత్తరాదిన ఉన్న రుతుపవనాల ద్రోణి శనివారం దక్షిణం వైపు మళ్లింది. అలాగే ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల ద్రోణి కొనసాగుతున్నది. ఫలితంగా రుతుపవనాలు చురుగ్గా మారి కోస్తా ఆంధ్ర, రాయలసీమల్లో శనివారం పలుచోట్ల వర్షాలు కురిశాయి. కొన్ని ప

75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ

కామారెడ్డి, జులై 25 (నేటినిజం ప్రతినిధి): ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆర్పీఎఫ్ బలగాలు చేపట్టిన బైక్ ర్యాలీ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగగా భారత్ మాతాకి జై అన్న నినాదాలతో హోరెత్తించారు. ఈ మేరకు బైక్ యాత్రకు రైల్వే పోలీసులు,పట్టణ సీఐ నరేష్ లు ఘనంగా స్వాగతం పలికారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ మేరకు కామారెడ్డి రైల్వే స్టేషన్ కు చేరుకున్న ఆర్పిఎఫ్ బలగలను ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ సింగ్, ఎస్సై సదానందం గౌడ్, పట్టణ సీఐ నరేష్ లు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆగస్టు 15 వరకు బైక్ ర్యాలీ కొనసాగనుందని యాత్రీకులు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో బైక్ ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఢిల్లీకి చేరుకునేలా ర్యాలీ నిర్వహించినట్లు యాత్ర చేపడుతున్నట్లు వివరించారు, ఈ కార్యక్రమంలో ఆూ బినయ్ గుప్తా,ఉఖీఖ ూఎ తావు నాయక్, ఆర్ పి ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు.. సికింద్రాబాద్ నుంచి పలు రూట్లలో నడవపనున్న రైల్వే

హైదరాబాద్, జులై 25: రద్దీని క్లియర్ చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్-మధురై మధ్య ప్రత్యేక రైళ్లను నడపనుంది. సికింద్రాబాద్-మధురై (07191) రైలు.. సికింద్రాబాద్‌లో రాత్రి 9.25 గంటలకు బయలుదేరి రాత్రి 8.45 గంటలకు మధురై చేరుకుంటుంది. ఈ రైలు ఆగస్టు 1,8,15, 22 తేదీల్లో ఉంటుంది.

మదురై-సికింద్రాబాద్ (07192) మదురై నుంచి సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి ఉదయం 7.25 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు ఆగస్టు 10,17, 24 తేదీల్లో సేవలు అందించనుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు జంక్షన్, తెనాలి జంక్షన్, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు జంక్షన్, రేణిగుంట జంక్షన్, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి జంక్షన్, తిరువణ్ణామలై, విల్లుపురంలో ఆగుతాయి.

రాష్ట్రపతి ప్రమాణ స్వీకారంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది- డా.కె.లక్ష్మణ్

న్యూఢిల్లీ, జులై 25: న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఈరోజు భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని బీజేపీ ఎంపీ డా.కె.లక్ష్మణ్ తెలిపారు. భారత రాష్ట్రపతి చద్రౌపదిముర్ము జీ: గిరిజన సంఘం నుండి భారతదేశపు మొదటి రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించిన మొదటి రాష్ట్రపతి అని డా.లక్ష్మణ్ కూ యాప్ ద్వారా తెలిపారు.

భద్రాచలం వరద బాధితుల సహాయార్థం రూ. 9 లక్షల విరాళం

- శ్రీ మిత్ర ఫౌండేషన్ - ఖమ్మం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి రూ.9 లక్షల విరాళాన్ని అందించారు



ఖమ్మం, జులై 25: (నేటినిజం ప్రతినిధి): సోమవారం హైదరాబాద్ లో మంత్రి పువ్వాడ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయా చెక్కును అందించారు. ఈ సందర్భంగా శ్రీ మిత్ర ఫౌండేషన్ వారిని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్, అసోసియేషన్ సభ్యులు పాలవరపు శ్రీనివాస్, అష్టల్ హాసన్, తదితరులు ఉన్నారు.

జీఎస్టీని రద్దు చేయాలని ఏపీలో 27, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్త నిరసనలు

అమరావతి, జులై 25: పాల ఉత్పత్తులపై కేంద్రం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని ఈనెల 27,28వ తేదీల్లో ఏపీ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఏపీ రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది . 27న గ్రామ స్థాయిలో పాల కేంద్రాల వద్ద, 31 న పాల అమ్మకాల కేంద్రాల వద్ద నిరసన చేపడుతున్నట్లు వెల్లడించింది. కేరళ రాష్ట్రం మాదిరిగా రెండు ఆవులు, గేదెల పెంపకం ద్వారా రోజుకు 10 లీటర్ల చొప్పున 100 రోజులు పాలు పోసే కుటుంబానికి రూ. 34 వేలు చెల్లించే పట్టణ ఉపాధి పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లీటరుకు రూ.4 ను పాల రైతులకు అందజేయాలని కోరారు. కేరళ తరహాలో అసెంబ్లీలో జీఎస్టీని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతు నాయకులు నిరసనలకు పిలుపునిచ్చారు.

తగ్గనున్న వరి సాగు.. గిట్టుబాటు ధర లేకపోవడమే కారణం

అమరావతి, జులై 25: ఆరుగాలం శ్రమించి రక్తాన్ని స్వేదంగా మార్చి అన్నదాతలు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లభించక పోవడం .. దీనికి తోడు పెరిగిన కూలీ, డీజిల్, ఎరువుల ధరలు? ప్రకృతి వైపరీత్యాలు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో డబ్బు చెల్లించకపోవడం వెరశి రైతులు వరి సాగు పట్ల మక్కువ చూపడం లేదు. ఏడాదికేడాది రాష్ట్రంలో వరి సాగు తగ్గుతోంది. వరి ప్రధానంగా పండించే కొన్ని జిల్లాల్లో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించిన విషయం విదితమే. వ్యయసాయ శాఖ అక్కడి రైతాంగానికి నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ లో వ్యాప్తంగా ఖరీఫ్ వరి సాగులో తగ్గుదల కనిపిస్తోంది. జూలై 1 నాటికి నిరుటి కంటే ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 27 శాతం తక్కువ విస్తీర్ణంలో నాట్లు పడ్డాయి. ఈ పరిస్థితి ధాన్యాగారంగా, అన్నపూర్ణగా అభివర్ణించే ఆంధ్రప్రదేశ్‌లోనూ నెలకొంది. వరి సేద్యం పట్ల రైతులు అంతగా ఆసక్తి చూపకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి.

ఎరువుల ధరల పెరుగుదల, అదనుకు కావాల్సిన ఎరువులు దొరక్క పోవడం, ధాన్యానికి మెరుగైన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటించకపోవడం, పెరిగిన డీజిల్, కూలీల ధరలతో ఖర్చులు అధికం కావడంతో పెట్టు-బడి ఖర్చులు పెరగడం వలన అన్నదాతలు వరి సాగుపై విముఖత చూపుతున్నట్లు- తెలుస్తోంది. ఈ ధోరణి స్థిరపడితే ప్రజల ఆహార భద్రత ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవలే కేంద్ర ఆహార మంత్రి పీయూష్ గోయల్, రైతులతో వరి సాగును రాష్ట్రాలు ప్రోత్సహించాలని, వీలైన మేరకు విస్తీర్ణాన్ని పెంచాలని చెప్పగా, ఆదిలోనే సాగు తగ్గుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. జులై ఒకటి నాటికి దేశ వ్యాప్తంగా 43.45 లక్షల హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయి. గతేడాది ఇదే సమయానికి 59.56 లక్షల హెక్టార్లలో నాట్లు పడ్డాయి. నిరుటి కంటే 16.11 లక్షల హెక్టార్లలో (27.05 శాతం) వరి నాట్లు తగ్గాయి.

వరి సాగుకు డిఏపి, ఎంఒపి, ఎన్-పి-కె ఎరువులు అవసరం కాగా వీటి ధరలు విపరీతంగా పెరిగాయి. దేశంలో ఏడెనిమిది మాసాలుగా ఎరువుల సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది. లభ్యత సరిగ్గా లేదు. డిఏపి, పొటాష్ కొరత తీవ్రంగా ఉంది. సమయానికి సరిపడా సరఫరా లేకపోవడంతో బ్లాక్ మార్కెట్ తలెత్తింది. ఈ సమస్యలతో రైతులు వరి వేయలేకపోతున్నారు. ఎరువుల ధరలు తగ్గించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎరువుల రేట్ల పెరుగు దలకు అంతర్జాతీయ విపణిని కేంద్రం సాకుగా చూపిస్తోంది. భారీ సబ్సిడీలతో ధరలను నియంత్రి స్తున్నామంటూ వైఫల్యాన్ని సమర్థించుకుంటోంది. ఈ నేథ్యంలోనే రాష్ట్రంలోనూ వరి నాట్లు తగ్గాయి. జులై 6 నాటికి 1.74 లక్షల హెక్టార్లలో పడాల్సి ఉండగా 90 వేల హెక్టార్లలోనే వేశారు. ఇదే సమయానికి రెండేళ్ల క్రితం99 లక్షల హెక్టార్లలో పడగా గతేడాది 1.14 లక్షల హెక్టార్లలో వేశారు. ఖరీఫ్‌లో వరి సాగు లక్ష్యం 16.30 లక్షల హెక్టార్లు. గత సంవత్సరం ఖరీఫ్‌లో అంత విస్తీర్ణంలో సాగైంది. కాగా సాధారణ విస్తీర్ణం 15.59 లక్షల హెక్టార్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాదికి మూడు పంటలని, వేసవి పంటలని, తుపాన్ల నష్టాన్ని అధిగమించేందుకు ముందస్తుగా డెల్టా కాల్వలకు నీళ్లని ప్రభుత్వం చెప్పగా వరి సాగులో జాప్యం నెలకొంది.

గతేడాది ఖరీఫ్‌లో విపత్తుల వలన దిగుబడి బాగా తగ్గింది. తొలుత హెక్టారుకు 4,933 కిలోల ఉత్పాదకతను ఆశించగా చివరికొచ్చేసరికి 4,351 కిలోలకు ఉత్పాదకత పడిపోయింది.

ఆ వారా ముందుగా వేసిన ఉత్పత్తి అంచనా 80.46 లక్షల టన్నుల నుండి 70.96 లక్షల టన్నులకు తగ్గింది. దాదాపు పది లక్షల టన్నులు తగ్గాయి. రబీలో బోర్లు, లిఫ్టులు, కృష్ణా డెల్టాలో వరి సాగును నియంత్రించడంతో విస్తీర్ణం మునుపటి రబీ కంటే రెండు లక్షల హెక్టార్లలో తగ్గింది. మరోవైపు ఖరీఫ్, రబీలో ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా జరగలేదు. ఇ-క్రాప్ వంటి నిబంధనలతో రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు ఎంఎస్‌పి కంటే తక్కువకు వ్యాపారులు, దళారులకు తెగనమ్ముకొని నష్టపోయారు. ఇప్పటికీ చాలా చోట్ల ఖరీఫ్, రబీలో కొన్న ధాన్యానికి ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదు. ఆర్‌బికెలన్నప్పటికీ ఎరువుల కొరత, బ్లాక్ మార్కెటింగ్‌తో రైతులు ఇబ్బందులెదుర్కొంటూనే ఉన్నారు. ఆ ప్రభావం వరి సాగుపై పడిందన్నది విశ్లేషకుల అభిప్రాయం. ఆహారభద్రత, రాష్ట్ర ఆనవాయితీ, రైతుల ఆదాయానికి కనీస గ్యారంటీ- ఇచ్చే వరి సాగును ప్రభుత్వం విరివిగా ప్రోత్సహించాలని సూచిస్తున్నారు.

ఆగస్టు 4న పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్, జులై 25: డిజిటల్ పాలనతో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిల్చిన తెలంగాణ తన సిగలో మరో కలికితురాయిని ఇముడ్చుకునేందుకు సిద్ధమవుతున్నది. ఆగస్టు 4న సీఎం కేసీఆర్ చేతులమీదుగా అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమై పోలీస్ శాఖతోపాటు, ఇతర విపత్తులకు పరిశోధన కేంద్రంగా భాసిల్లనున్న పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభానికి నోచుకుం టోంది. 19 అంతస్థులతో అద్భు త డిజైన్‌తో నిర్మించిన ఈ భవనం తెలం గాణకు మరో అదనపు ఆకర్షనగా మార నుంది. ఈ కమాండ్ కంట్రోల్ భవనంలో 19 అంత స్థులు నిర్మించగా, 14, 15వ అంతస్తుల వరకు ప్రజలను అనుమతించ నున్నారు. ఇక్కడి నుంచి హైదరాబాద్ అందాలను వీక్షించేందుకు వీలు కల్గనుంది. ఈ కమాండ్ కంట్రోల్ సెం టర్ 1,12,077 చదరపు కిలోమీటర్లను కవర్ చేయనుంది. తెలంగాణలోని ప్రతీ ఇంచును 360 డిగ్రీల కోణంలో వీక్షించి పోలీస్‌లకు మేలు చేయనుంది. ఇందుకు పోలీస్ రాడార్ సేవలను వినియోగించ నున్నారు. క్షణాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏ మారుమూల ప్రాంతంలో ఏమి జరిగినా తెలుసుకునేందుకు అత్యంత ఆధునిక పరాజ్ఞానాన్ని ఈ కేంద్రంలో వాడుతున్నారు. మొదట్లో ఈ భవనాన్ని రూ. 350కోట్లతో అంచనా వేసినప్పటికీ పెరిగిన ధరలతో మరో రూ. 235కోట్లు అదనంగా ఖర్చయ్యాయి. దీంతో మొత్తం వ్యయం రూ. 585కోట్లకు చేరింది. ఇందులో ఐదు టవర్లు ఉన్నాయి. టవర్ ఏ లో హైదరాబాద్ సీపీ ఆఫీస్, టవర్ బీలో టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్ ఉంది. ఈ సెంటర్‌లో ఎమర్జెన్సీ మేనేజ్‌మెం ంట్ రెస్పాన్స్ సిస్టం పనిచేయనుంది. డయల్ 100 వార్‌రూం కూడా ఇక్కడినుంచే నడుస్తుంది.

శాంతి భద్రతల పరిరక్షణతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని పరుగులు పెట్టించేలా ఇక్కడినుంచి డిజిటల్ పద్ధతిలో పాలన సాగనుంది. రాష్ట్రంలో దాదాపు 10లక్షలకుపైగా సీసీ కెమెరాలను పోలీస్ శాఖ ఏర్పాటు చేసింది. ఈ కెమెరాలన్నీ ఇకపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించనున్నారు. ఇక్కడినుంచే పర్యవేక్షణ కొనసాగనుంది. ఇక్కడినుంచి రాష్ట్రం మొత్తం వీక్షించినున్నారు. ఇందులోనే సర్వర్లు, డబుల్ హైట్ వీడియో కాలింగ్ సౌకర్యాలు, సర్వైలెన్స్ కెమెరా ఫుటేజీకి చర్యలు తీసుకుంటున్నారు. ఫీల్డ్ పోలీస్‌లకు ఇక్కడినుంచి బ్యాక్‌ఎండ్ సపోర్టు లభించనుంది. ఇక్కడి నుంచి వరదలు, విపత్తులు, భారీ వర్షాలు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటివి సంభవించిన సమయంలో క్రైసిస్ మేనేజ్‌మెంట్, విపత్తు నిర్వహణ సేవలు అందించనున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు ఇక్కడినుంచి అనుసంధానం ఉండనుంది. స్పెషల్ ఇంటలిజెన్స్, డేటా అనలిస్ట్, సోషల్ మీడియా యూనిట్లువంటి సేవలుపై నిఘా ఇక్కడినుంచే కొనసాగి స్తారు. ఇప్పటికే రాష్ట్రంలో పరిపాలన అంతా డిజిటల్ రూపంలో ముఖ్యమంత్రి ఎదుట ప్రత్యక్షం అయ్యేలా కార్యాచరణ చేపట్టారు. తెలంగాణ అధికారిక పాలన అంతా ఎలక్ట్రానిక్ డిజిటలైజ్ చేసేందుకు సర్కార్ కార్యాచరణ చేసింది. ఏ మూలన ఏం జరుగుతోందో ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా సాంకేతిక ఏర్పాట్లను సమకూ ర్చుకుంటోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ప్రభుత్వ కార్యాలయాలను కమాండ్ కంట్రోల్ ద్వారా డిజిటల్ రూపంలో కేంద్రీకృతం చేసేందుకు సన్నా హాలు జరుగుతున్నాయి. సీఎం అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌తోపాటు, సచివాయంలో ఈ అధునాతన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కొత్తగా నిర్మిత మవుతున్న సచివాలయం దసరా నుంచి ఉనికి లోకి రానున్నది. అయితే ఈ మేరకు భవిష్యత్ అవసరాలకు ఢీటుగా సాంకేతికతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది.

వచ్చే నెల 4నుంచి అందుబాటులోకి రానున్న పోలీస్ కమాండ్ కంట్రోల్ సిస్టం ద్వారా అన్ని జిల్లాలు, కార్యాలయాల్లో డిజిటల్ కాన్ఫ రెన్సి ంగ్ సౌకర్యాలను కల్పిస్తున్నారు.

వీడియో కాన్ఫరెన్స్ సౌలభ్యాన్ని మరింత ఆధునీ కరించే కసరత్తు జరుగుతోంది. వీడియా కాలింగ్ సౌకర్యానికి శాటిలైట్ నెట్ వర్క్ వినియోగంతోపాటు, దస్త్రాల్ ట్రాకింగ్ సిస్టంను కూడా ఆధునీకరిం చాలని సర్కార్ నిర్ణయించింది. ప్రతీ ఫైల్‌ను బార్ కోడింగ్ చేసి దాని స్థితిగతు లను ఎప్పటి కప్పుడు పరిశీలించడం ద్వారా పెండిం గ్‌లను నివారించి పారద ర్శకత పెంచే చర్యలను చేపడుతోంది. ఇక ప్రభుత్వ సమాచారం, శాఖల్లోని కీలక అంశాలను ఎప్పటికప్పుడు సమాచారం అప్‌డేట్ చేసేలా సాంకేతికను విని యోగంలోకి తేనుంది. తద్వారా సమాచార సేకరణ సులువవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లా కలెక్టరేట్లలో డీడీఆర్‌సి సమావే శాలు, ప్రతీ సోమవారం జరిగే గ్రీవెన్స్‌ల తీరుతెన్నులను నేరుగా ప్రభుత్వం వీక్షించనుంది. నీటి ప్రాజెక్టుల నిర్మాణాల పురోగతి, విపత్తుల సమయంలో సర్కార్ ఆదేశాలు, సహాయ చర్యల పరిశీలన, ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణ అంతా వీడియో రూపంలో నేరుగా వీక్షించే వెసులుబాటు అందుబాటులోకి తేనున్నారు. దీంతో పాలనలో జాప్యం, నిర్లక్ష్యం తొలగనుందని అంచనా వేస్తున్నారు. క్రమంగా వివిధ శాఖలు, అసెంబ్లి వంటి కీలక అన్ని విభాగాల్లో ఈ-పాలనను అమలులోకి తెచ్చేలా ప్రయ త్నాలు ముమ్మర మయ్యాయి. సీఎం కేసీఆర్ డైరెక్షన్‌తో మరోసారి కాగితపు రహిత పాలనతో వచ్చే లాభాలు, సమాచార గోప్యత వంటి అంశాలపై గుడ్ గవర్నెన్స్ (సుపరిపాలన శాఖ) నివేదికను సిద్ధం చేసింది. సత్వర పాలన, మెరుగైన ఫలితాలు డిజిటల్ పాలనతోఅందుబాటు లోకి వస్తాయన్న గుడ్ గవర్నెన్స్ సూచనలను పరిశీలిస్తున్న ప్రభుత్వం తాజాగా ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేసింది. గుడ్ గవర్నెన్స్ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఈ-పాలన దిశగా కసరత్తును ముమ్మరం చేసి, ప్రభుత్వ పాలనకు మెరుగైన ఆన్‌లైన్ శాస్త్ర సాంకేతిక అప్లికేషన్లను రూపొందించింది. తద్వారా ప్రభుత్వ నిర్ణయాల సత్వర అమలు, ప్రగతి పరిశీలన, కేబినెట్ నిర్ణయాల్లో గోప్యత ఉండేలా ఈ అప్లికేషన్‌లో అనేక జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది.

గతంలో ప్రయోగాత్మకంగా

గతంలో కేబినెట్ సమావేశాల్లో ప్రయోగాత్మకంగా అప్లికేషన్‌ను వాడినట్లు అధికారులు తెలిపారు. ఈ అప్లికేషన్ ఇచ్చిన సత్ఫలితాల అనుభవంతో మరింత మెరుగ్గా మరిన్ని అదనపు సదుపాయాలతో అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లుగా తెలిసింది. ఇది అందుబాటులోకి వస్తే మంత్రులు, సెక్రటరీలకు సమాచారంతోపాటు ఎజెండా, ప్రభుత్వ నిర్ణయాలు, ప్రజా సంక్షేమ పథకాలు, వాటి అమలు, గతంలో నిర్వహించిన ప్రభుత్వ సర్వే వివరాలు వారి ముగిటే క్షణాల్లో ప్రత్యక్షం కావడంతో పాటు ప్రభుత్వ ప్రగతి, మంత్రుల అభిప్రాయాలు, స లహాలు స్వీకరణ అంతా ఈ అప్లికేషన్ ద్వారా సేకరించేం దుకు సులువు కానుంది.

మన ఊరు- మనబడితో సత్ఫలాలు - ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, (ప్రభన్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మనబడి కార్యక్రమంతో సర్కారు బడులు కొత్త రూపు సంతరించుకుంటాయని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డు హైస్కూల్‌లో రూ. 28.16 లక్షల నిధులతో మౌళిక వసతుల కల్పన పనులకు ఎమ్మెల్యే దాసరి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనతోపాటు అభివృద్ధి పనులు చెపట్టడం సత్ఫలితాలనిస్తుందన్నారు.

వసతులు మెరుగు కావడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కార్పోరేట్ స్థాయి విద్యనందించేందుకు సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలను మంజూరు చేస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, కౌన్సిలర్ గాదె మాధవి, అగుల్ల శ్రీశైలం, రాజేశం, ఎస్ఎంసీ చైర్మెన్ అజ్మత్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, తెరాస నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డెంగ్యూ మలేరియా అతి సారం వ్యాధుల గురించి అవగాహన సదస్సు

కామారెడ్డి, జులై 25 (నేటినిజం ప్రతినిధి): డెంగీ, మలేరియా, అతిసారం వంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది , మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో పారిశుద్ధ్యం, వైద్యం, తాగునీరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడారు. డెంగీ, మలేరియా లక్షణాలు ఉంటే వారికి పరీక్షలు చేయించి, నమీపంలోని ఏరియా ఆసుపత్రిలో అవసరమైన చికిత్సలు చేయించాలని సూచించారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చూడాలన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిలువ లేకుండా చూడాలన్నారు. దోమలు నిల్వ ఉండకుండా ప్రతి ఆదివారం డ్రైడే ను నిర్వహించాలన్నారు. అర్హత గల వారందరూ బూస్టర్ డోస్ తీసుకోని కరోనా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దయాకర్ రావు మాట్లాడారు. గ్రామాల్లో మురుగునీటి కాలువల్లో పూడిక ఉంటే తక్షణమే తొలగించాలని సూచించారు. తాగునీటి ట్యాంకుల పైప్ లైన్లు లీకేజీలు ఉంటే తక్షణమే పూడ్చాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా గ్రామాల్లో దండోరా (టామ్ టామ్)వేయించాలని అధికారులను ఆదేశించారు. హోటల్స్, కిరణ్ దుకాణాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. పరిశుభ్రత చర్యలు పాటించకపోతే యజమానుల కు జరిమానా విధించాలని కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో వీరు ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాత భవనాల్లో తరగతి గదులు నిర్వహించవద్దని సూచించారు. విద్యార్థులకు ఫ్రైడే, డ్రై డే పై అవగాహన కల్పించాలని కోరారు. కరోనా రాకుండా అర్హత గల విద్యార్థులందరికీ వాక్సినేషన్ చేయించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్సో రాష్ట్ర మంత్రులు కమలాకర్, సత్యవతి రాథోడ్, సిఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడారు. వసతి గృహాల విద్యార్థులకు పౌష్టికాహారం అందే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. డెంగీ వచ్చిన ఇంటికి 50 మీటర్ల దూరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి

ఆదివారం ఇంటింటికి వెళ్లి ఇండ్ల లో ఉన్న పాత సామాగ్రిని తొలగించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న టైర్లను, బాటిల్స్, కూలర్లను, కొబ్బరి చిప్పలను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని మండల స్థాయి అధికారులకు తెలిపారు. రైస్ మిల్లర్లు రోజువారి లక్ష్యాలను మిల్లింగ్ చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడు భోజనం చేసి తర్వాత విద్యార్థులకు భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో శానిటేషన్కు అవసరమైన వస్తువులను నిల్వ చేసుకోవాలని తెలిపారు. బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పరిశుద్ధ నిర్వహణ పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మొదలు డివిజన్, మండల స్థాయి పంచాయతీ అధికారులు ప్రతినిత్యం పారిశుద్ధ్య నిర్వహణ పనులను పర్యవేక్షణ చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి లక్ష్మణ్ సింగ్, జిల్లా షెడ్యూల్ కులాల అధికారిని రజిత, ఎస్పీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, మునిసిపల్, రెవెన్యూ, డి ఎల్ బి పివోలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

28 నుంచి మావోయిస్టుల వారోత్సవాలు.. ఏవోబీలో అన్నల అలజడి!

అమరావతి, జులై 25: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మళ్లీ మావో పంజా విసురుతోంది.. గత రెండేళ్ళుగా ఉనికి కోసం పాట్లు పడుతున్న అన్నలు తమ గత ప్రాభవాన్ని చాటి చెప్పేందుకు సన్నద్ధమవుతున్నారు..కరొనా కంటకాలం, లొంగుబాట్లు, గిరిజనుల వ్యతిరేకతతో మరింత బలహీనపడిన విప్లవరక్తం ఇప్పుడిప్పుడే పుంజుకుంటోందా.. అన్నట్టు ఇటీవల కాలంలో కొన్ని దాడులు, ఘటనల ద్వారా ట్రైల్‌రన్ వేశారు అన్నలు. జవాన్లు పెద్ద సంఖ్యలో బలైన ఘటన దీనిలో భాగమే. అయితే అంతే ఢీటుగా పోలీసు బలగాలు సమాధానం చెబుతున్నాయి. కాలు కదిపినా అప్రమత్తమయ్యే విధంగా నిఘా యంత్రాంగం సునిశితంగా పని చేస్తోంది. అయినా సరే..

ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దామనే లక్ష్యంతో మావో యిస్టు పార్టీ ముందడుగు వేస్తోంది. ఇందుకు అమరుల సంస్మరణ వారోత్సవాలను వేదిక చేసుకుంటోంది. విప్లవోద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో పాలకవర్గాలు అమ లు చేస్తున్న 'అపరేషన్ సమాధాన్ ? ప్రహార్' దాడులను ఓడిస్తూ దృఢసంకల్పం తదితర ఆదర్శాలను స్మరించుకుంటూ అమరుల బాటలో ముందు కు సాగుదామని మావోయిస్టులు ప్రతిన బూనారు. ఈమేరకు ప్రజలకు పిలుపునిస్తూ ఓ లేఖను విడుదల చేశారు. ఏఓబి జోన్ వ్యాప్తంగా జూలై 28వ తేదీ నుంచి ఆగస్

నేటి నుంచి ఏపీ టెట్-2022 హాల్‌టికెట్లు జారీ

అమరావతి, జులై 25: ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష-ఏపీ టెట్ హాల్‌టికెట్లు ఇవాల్టి నుంచి విడుదలకానున్నాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ష్టబిబిజూబ://ఇబవ.జీజూ.ణనీల.తిని/ లేదా ష్టబిబిజూబ://జీజూబివబి.జీజూఇటబబ.తిని/ వెబ్‌సైట్ నుంచి నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే.. జులై 26 నుంచి మాక్ టెస్ట్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఈ మాక్ పరీక్షలకు హాజరుకావొచ్చు.

ఏపీ టెట్ పేపర్-2 ఏ అర్హతల్లో మార్పు చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు డిగ్రీలో 40 శాతం మార్కులు ఉన్నా పేపర్-2ఏకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఒక్కసారికి మాత్రమే సడలింపు ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు డిగ్రీలో 40 శాతం మార్కులున్నా బీఈడీ చేసేందుకు ఉన్నత విద్యామండలి అర్హత కల్పిస్తున్నది. అందుకని టెట్ రాసేందుకు 45 శాతం మార్కులు ఉండాలనే నిబంధన పెట్టారు. దీంతో రిజర్వేషన్ క్యాటగిరీ అభ్యర్థులు నష్టపోతున్నందున ఈ మార్పు చేస్తున్నట్లుగా తెలుస్తున్నది.

ఏపీలో టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు టెట్ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయ నియామక పరీక్షలో 20 శాతం వెయిటేజీ కూడా ఉన్నదిది. అభ్యర్థులు 1-5 తరగతుల బోధనకు పేపర్-1 (ఏ, బీ), 6-8 తరగతుల బోధనకు పేపర్-2 (ఏ, బీ) లో అర్హత సాధించాల్సి ఉంటుంది. కాగా, టెట్ ఆన్‌లైన్ అప్లికేషన్స్ స్వీకరణ జూన్ 16 నుంచి ప్రారంభమైంది. ఈ నెల 15 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం ఇచ్చారు.

జమ్మికుంట-హుజూరాబాద్‌ను జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం

-ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ , జులై 25: జమ్మికుంట-హుజూరాబాద్‌లను గొప్ప జంట నగరాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, దేశిని స్వప్న-కోటి, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయతో కలిసి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఒకరికొకరు తినిపించుకున్నారు. స్థానికులకు పంపిణీ చేశారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం నిధుల వరద పారిస్తున్నారని, వారికి రుణపడి ఉండాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ ఇచ్చిన 'గిఫ్ట్ ఏ స్మైల్' పిలుపులో భాగంగా మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుంటానని, స్కూల్, గ్రామ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కేటీఆర్ బర్త్ డే వేడుకలు ఆనందాన్నిస్తున్నాయని, వేడుకలను టీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలుపొందిన సంబురాలుగా అభివర్ణించారు. తర్వాత కార్యకర్తలతో నృత్యాలు చేశారు. ఈద్గాలో మొక్కలు నాటారు. అంతకుముందు ఎమ్మెల్సీకి భారీ స్వాగతం పలికారు. డోలు చప్పుళ్లు, పటాకులు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు వీరన్న, భిక్షపతి, రవీందర్, విజయలక్ష్మి-మల్లయ్య, అరుణ-రవీందర్, స్వరూప-శ్రీహరి, ప్రణీత-దిలీప్, రాధ-సదానందం, శ్వేత-రమేశ్, శ్రీనివాస్, మల్లయ్య, నరేశ్, సుగుణ-వెంకటేశ్, రామ్మోహన్, రాము, సారంగం, రమేశ్, భాస్కర్, శ్రీలత-సంపత్, రాజయ్య, దీప్తి-కిషన్‌రెడ్డి, సదానందం, రాజ్‌కుమార్, లావణ్య-సంపత్ పాల్గొన్నారు.

తిరుచానూర్‌లో ఆగస్టు 5న వరలక్ష్మీ వ్రతం : జెఈవో

తిరుపతి. జులై 25: భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే పర్వదినాల్లో ఒకటైన వరలక్ష్మీ వ్రతాన్ని ఆగస్టు 5న తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తామని జెఈవో వీరబ్రహ్మం తెలిపారు. వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై సోమవారం జెఈవో తిరుచానూరులోని ఆస్థాన మండపంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులు నేరుగాను, వర్చువల్ గాను వ్రతంలో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా టికెట్లు జారీ చేస్తామన్నారు. ఆలయం, ఆస్థాన మండపంలో వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ అలంకరణలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారన్నారు. ఎస్ఈలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రవాణా విభాగాధిపతి శేషారెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, విజివో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

45 వత్సరాల

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

శ్రీ త్యాగరాయగానసభ

సంయుక్త ఆధ్వర్యంలో

జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్

డా॥ సి. నారాయణ రెడ్డిగారి

91వ జయంతి సందర్భంగా

చారిత్రక నవలా చక్రవర్తి

ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌గారికి

సినారె-సాహితీ

పురస్కారం-బహూకరణ

శనివారం 30-07-2022 సా॥ 6 గంటలకు

కళా సుబ్బారావు కళావేదిక,

శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి

ముఖ్యఅతిథి : జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి
పూర్వ ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు

సభాధ్యక్షులు : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త

విశిష్ట అతిథి : శ్రీ కళా జనార్దనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

గౌరవ అతిథి : డా॥ అక్కిరాజు సుందర రామ కృష్ణ
ప్రముఖ రంగస్థ, సినీ నటులు

ఆత్మీయ అతిథులు : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం
డా॥వి. భాస్కర్ రాజు, ఎం.ఎస్.
ఆర్తోపెడిక్ సర్జన్, 'ధర్మమార్గం' టి.వి. ఛానల్ అధిపతి

సా॥ 7-30 గంటల నుండి
సినీ విజ్ఞానవిశారద శ్రీ ఎస్.వి. రామారావు రూపొందించిన
'సాహితీ సవ్యసాచి సినారె' లఘు చిత్రం ప్రదర్శన

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐపిఎస్. (ఆ) అధ్యక్షులు, కిన్నెర
మద్దాళి రఘురామ్ కార్యదర్శి, కిన్నెర
కళాశారద కార్యదర్శి, శ్రీ త్యాగరాయగానసభ

ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయాలు

న్యూఢిల్లీ, జులై 25: సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ ను నిర్మూలించడం మరియు పిడబ్ల్యుఎమ్ ఆర్, 2016 యొక్క సమర్థవంతమైన అమలు కొరకు చీఫ్ సెక్రటరీ/ అడ్మినిస్ట్రేటర్ అధ్యక్షతన మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశాయి. దీనికి సంబంధించి మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి టాస్క్ఫోర్స్ను కూడా ఏర్పాటు చేసింది. రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు మరియు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు/ డిపార్ట్ మెంట్ లు కూడా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దానిని నిర్ణీత కాలవ్యవధిలో అమలు చేయాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణతో సహా ఘన వ్యర్థాల నిర్వహణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారత ప్రభుత్వం రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు అదనపు కేంద్ర సహాయాన్ని అందిస్తుంది. స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించింది

సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓఓఇ యూనిట్లకు మద్దతు అందించే పథకాలను కలిగి ఉంది, ఇందులో ప్రత్యామ్నాయాలు/ఇతర ఉత్పత్తులకు మారడానికి నిషేధించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీలో ఇంతకు ముందు పాల్గొన్న అటువంటి యూనిట్లకు మద్దతు ఉంటుంది. ఈ పథకాలు పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా టెక్నాలజీ అప్ గ్రేడేషన్, అవగాహన కల్పించడం, మార్కెటింగ్ మద్దతు, మౌలిక సదుపాయాల మద్దతుకు సంబంధించి మద్దతును అందిస్తాయి.

పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అమెండ్మెంట్ రూల్స్, 2022 ద్వారా ప్లాస్టిక్ ప్యాకేజింగ్ కోసం పొడిగించిన నిర్మాత బాధ్యతపై మార్గదర్శకాలను 16 ఫిబ్రవరి, 2022 న నోటిఫై చేసింది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా, కంపోస్టబుల్ ప్లాస్టిక్ లతో తయారు చేయబడ్డ ప్యాకేజింగ్ మరియు క్యారీ బ్యాగులు ఎక్స్ టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ కింద కవర్ చేయబడతాయి. కంపోస్టబుల్ ప్లాస్టిక్ లతో తయారు చేయబడ్డ ప్యాకేజింగ్ మరియు క్యారీ బ్యాగులను ఎక్స్ టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ కింద ఇండస్ట్రియల్ కంపోస్టింగ్ యూనిట్ లకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉత్పత్తిదారులు, దిగుమతిదారులు మరియు బ్రాండ్ యజమానులు కలిగి ఉంటారు.

కేంద్ర పర్యావరణ, అటవీ , వాతావరణ మార్పుల శాఖ స హాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

మంకీపాక్స్‌కి వ్యాక్సిన్ రెడీ.. మశూచీ టీకానే వాడుతున్న యూరప్ దేశాలు

న్యూఢిల్లీ, జులై 25: మంకీపాక్స్8 మహమ్మారిగా మారి ప్రపంచ దేశాలను భయాందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే 72 దేశాల్లో 16వేల మందికి సోకింది. భారత్‌లోనూ నాలుగు కేసులను ధృవీకరించారు వైద్య అధికారులు. అందులో కేరళలో విదేశాల నుంచి వచ్చిన ముగ్గురిలో లక్షణాలు కనిపించాయి. మరోకటి తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో కూడా ఇట్లాగే విదేశాల నుంచి వచ్చిన వ్యక్తిలో బయటపడింది. ఇక.. ఈ అంటువ్యాధికి వ్యాక్సిన్ కనుగొనే పనిలోపడ్డారు వైద్యనిపుణులు. కాగా, మశూచీ (స్మాల్‌పాక్స్) కోసం తయారు చేసిన వ్యాక్సిన్ 'ఇమ్వానెక్స్'ని మంకీపాక్స్‌కి వాడాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయించింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ మంకీపాక్స్ ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించిన తర్వాత ఈ అంటువ్యాధిని అరికట్టేందుకు మశూచి వ్యాక్సిన్‌ను ఉపయోగించాలని యూరోపియన్ యూనియన్ ఆమోదించింది. ఈమేరకు డ్రగ్‌ని అభివృద్ధి చేసిన డానిష్ డ్రగ్‌మేకర్ బవేరియన్ నార్డిక్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. యురోపియన్ యూనియన్ ఔషధాల సిఫారసుకు తగ్గట్టు ఐరోపా కమిషన్ కంపెనీకి చెందిన మశూచి వ్యాక్సిన్ "ఇమ్వానెక్స్" కు మార్కెటింగ్ అధికారాన్ని పొడిగించారని బవేరియన్ నార్డిక్ తెలిపారు.

కాగా, అన్ని యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలతో పాటు ఐస్‌లాండ్, లీచ్‌టెన్‌స్టైయిన్, నార్వేలో ఈ డ్రగ్ వినియోగానికి పర్మిషన్ ఇచ్చింది. మశూచి నివారణ కోసం 2013 నుండి ఇజయిలో ఇమ్వానెక్స్ ఆమోదంలో ఉంది. మంకీపాక్స్ వైరస్, మశూచి వైరస్‌ల మధ్య దగ్గర సంబంధం ఉన్నందున మంకీపాక్స్ ని అరికట్టేందుకు పనికొచ్చే వ్యాక్సిన్‌గా దీన్ని వైద్య నిపుణులు సజెస్ట్ చేస్తున్నారు.

1980లో నిర్మూలించిన మశూచి కంటే మంకీపాక్స్ తక్కువ ప్రమాదకరమైనదని, కాకపోతే అంటువ్యాధిగా కొనసాగుతోందని చెబుతున్నారు వైద్య నిపుణులు. ఐదు రోజుల వ్యవధిలో జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వెన్నునొప్పితో పాటు.. కోతుల మాదిరిగా దద్దుర్లు వస్తాయని చెబుతున్నారు. ఆ తర్వాత ముఖంపై, అరచేతులు, అరికాళ్లపై బొబ్బలు కనిపిస్తాయి. గాయాలు, మచ్చలు, చివరకు స్కాబ్‌ల మాదిరిగా మారతాయి. మంకీపాక్స్ ఇన్ఫెక్షన్ల పెరుగుదల గత మే నెల నుండి పశ్చిమ, మధ్య ఆఫ్రికా దేశాల బయట కనిపించిందని, ఈ వ్యాధి చాలా కాలంగా వ్యాపించి ఉన్నట్టు తెలుస్తోంది.

వర్షాలు, వరదల నేపథ్యంలో సర్కారు అప్రమత్తం

-కలెక్టర్ అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లవద్దు

కరీంనగర్ , జులై 25: భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రభుత్వం సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నది. ఇందులో భాగంగా ఆదివారం నుంచి ఆగస్టు 2 వరకు పల్లెపల్లెనా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సీఎం కేసీఆర్ శనివారం ఆదేశించారు. అవసరమైన బ్లీచింగ్ పౌడర్, లైమ్, మలాథిన్, బైటెక్, ఆయిల్ బాల్స్, ఫాగింగ్ మిషన్లు, స్ప్రేయర్లు అందుబాటులో ఉంచి వినియోగించుకోవాలని నిర్దేశించారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా అధికారులు కదిలారు. ఆదివారం కొన్ని గ్రామాల్లో స్పెషల్‌డ్రైవ్ చేపట్టినట్లు డీపీవో వీర బుచ్చయ్య తెలిపారు. కలెక్టర్ అనుమతి లేకుండా ఉద్యోగులు హెడ్ క్వార్టర్స్ వదిలి వెళ్లరాదని, మెడికల్ తప్ప ఇతర సెలవులన్నీ రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. జిల్లా స్థాయిలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీపీవోలు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, డీఎల్‌పీవోలు, మండలస్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామస్థాయిలో సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు పారిశుధ్య ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని పేర్కొన్నది. చిన్న పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా ఫాగింగ్ మిషన్లు, స్ప్రేయర్లు కొనుగోలు చేయలేని పరిస్థితి ఉంటే మేజర్ పంచాయతీల నుంచి కొనుగోలు చేసి ఇవ్వాలని ఆదేశించింది. అవసరమైతే స్ప్రేయర్లను రైతుల నుంచి అద్దెకు తీసుకోవాలని స్పష్టం చేసింది.

ఊరూరా విస్తృతంగా..

ఊరూరా విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఫాగింగ్ చేపట్టాలని, నిలిచి ఉన్న నీటిని బయటకు పారదోలాలని, నీటిని బయటకు వెళ్లే మార్గం లేకుంటే ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రతి రోజూ డ్రైనేజీల్లో సిల్ట్‌ను తొలగించాలని. నీటి నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్‌తోపాటు గంబూషియా చేపలను వదలాలని, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బురద నీరు ఉన్న చోట ప్రతి రోజూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, లార్వా నిరోధక కెమికల్స్‌ను స్ప్రే చేయాలని ఆదేశించారు. రక్షిత మంచినీటి పైప్‌లైన్ల లికేజీలను అరికట్టాలని, ఇందుకు మిషన్ భగీరథ అధికారుల సహాయాన్ని తీసుకోవాలన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజలు వడబోసిన నీటినే తాగాలని, వేడి, తాజా ఆహారాన్నే తీసుకోవాలని గ్రామాల్లో మైకుల ద్వారా విస్తృత ప్రచారం చేయించాలని అధికారులు ఆదేశించారు. క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే సరఫరా చేయాలని, సర్పంచులు, కార్యదర్శులు ప్రతిరోజు గ్రామంలో పర్యటించాలని సూచించారు. సాధారణం కంటే ఎక్కువ వ్యాధులు నమోదైన ప్రాంతాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సమాచారం అందించి ఆ ప్రాంతంలో ప్రత్యేక హెల్త్ క్యాంపులను నిర్వహించాలని స్పష్టం చేశారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, డీపీఓ, డీఎల్‌పీఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేయాలని సూచించారు. హోటళ్లు, ఇతర ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించాలని, మాంసం అమ్మే దుకాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్దేశించారు.

ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం..

సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఆదివారం నుంచి ఆగస్టు 2 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఈ నెల 11 నుంచే గ్రామాల్లోనే పర్యటిస్తున్నాం. ప్రతిరోజూ ఊరూరా పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తాం. ఎక్కడైనా వ్యాధులు ప్రబలినట్లు మా దృష్టికి వచ్చిన వెంటనే కలెక్టర్ ఆదేశాలతో అక్కడ ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నాం.

భార్యాభర్తల బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు స్పౌజ్ ఉపాధ్యాయుల ధర్నా

ఖమ్మం, జులై 25: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో 317 జీవో వలన వేరు చేయబడిన భార్యాభర్తలను సుమారు 1800 మందిని ఒకే చోటికి చేర్చాలని మానసికంగా శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే విద్యాబోధన సజావుగా సాగుతుంది. కానీ 317 జీవో వలన భార్యాభర్తలు వేరు వేరు చోట ఉండటం వలన పిల్లల బాగోల్ని పట్టించుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సీఎం సైతం భార్యాభర్తలను ఒకే చోటికి తీసుకువస్తానని మానవతా దృక్పథంతో ఒకే చోటుకు చేరుస్తానని హామీ ఇచ్చారు. దయచేసి మా కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భార్యాభర్తలను ఒక చోటికి చేర్చి మా కుటుంబాలను పిల్లలను కాపాడాలని, విద్యాభివృద్ధికి దోహదపడాలని మనవి చేస్తున్నాము. ఈ విషయంపై ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేసి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పౌజ్ ఫోరమ్ అధ్యక్షులు బి. అమ్రు కామ్, కన్వీనర్ విజయ్, వెంకటేశ్వర్లు, శశిధర్, సుభాషిణి, పద్మం, సక్కుబాయి, శ్రీనివాస్, నరసింహారావు, మాధురి, రాజ్యలక్ష్మి, మాధవి, స్వర్ణలత, కవిత, సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

మంజీరా డ్యామ్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా 25 (నేటి నిజం ప్రతినిధి) భారీగా కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లాలోని మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి మండలంలోని మంజీరా డ్యామ్ ను సోమవారం నాడు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జిల్లా తెరాస అధ్యక్షుడు చింత ప్రభాకర్ సందర్శించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రానికి అత్యంత దగ్గరగా ఉన్న మంజీరా డ్యామ్ ని రాబోవు రోజుల్లో పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు .

దీని విషయమై ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తో మాట్లాడి కేంద్రం నుండి నిధులు రాబట్టి పర్యాటక కేంద్రంగా మంజీరా డ్యామ్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సంగమేశ్వర బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జిల్లాలోని సాగు త్రాగు నీరు పుష్కలంగా అందుతాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బొంగుల రవి , విజేందర్ రెడ్డి, సంగారెడ్డి పట్టణ తెరాస ప్రధాన కార్యదర్శి సర్సింలు, మైనారిటీ నాయకులు సాబీర్, ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజిద్దాం..

హైదరాబాద్, జులై 25: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే పూజించి, కాలుష్య పెంపును నివారిద్దామని కుమ్మర సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాజిగిరి దయానంద్ అన్నారు.

రిజె చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ గాయత్రి నగర్ చౌరస్తాలోని ఆనంద్ బంకెట్ ఫంక్షన్ హాల్లో శనివారం కుమ్మర సంఘం తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో మల్యాజిగిరి దయానంద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే పూజించాలని కోరారు. మట్టి గణపతులను తయారు చేసేందుకు రాష్ట్రంలోని 33 జిల్లాల కుమ్మరులు 330 మంది మాస్టర్ ట్రైనర్స్, 3500 మంది కుమ్మర వృత్తిదారులు శిక్షణ పొంది ఉన్నారని తెలిపారు. శిక్షణ పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధునాతన యంత్రాలు అందించాలని కోరారు.

వాటితో వెంటనే గణపతి విగ్రహాల తయారీ మొదలు పెట్టి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సకాలంలో విగ్రహాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు గుండాల గోవర్ధన్, ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మోహన్ కుమార్, నాయకులు యాదయ్య, సుభాష్, ఎగిరిశెట్టి బాల్‌రాజ్, గోపాల్, చంద్రమోహన్, ఎన్.హనుమంతు పాల్గొన్నారు.

వరదముంపు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి వేముల

నిజామాబాద్, జులై 25: రైతులు ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటామని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ఏర్గట్ల మండలం దోంచంద గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట ముంపునకు గురైన ప్రాంతాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామస్తులు, రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అధిక వరదల నేపథ్యంలో పంట పొలాల్లో ఇసుక మేటలు పేరుకుపోవడాన్ని పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. బాధిత రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. మంత్రి ఆదేశాల మేరకు ఇటీవల జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సెంట్రల్ కమిటీ అధికారులు వర్ష ప్రభావిత ప్రాంతాలని పరిశీలించిన సంగతి తెలిసిందే.

రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం అనంతరం శుభాకాంక్షలు తెలిపిన చైనా, శ్రీలంక అధ్యక్షులు

న్యూఢిల్లీ, జులై 25: భారతదేశ 15వ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాలులో సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ ఆమె ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమెకు చైనా, శ్రీలంక అధ్యక్షులు జిన్‌పింగ్, రణిల్ విక్రమసింఘే అభినందనలు తెలిపారు. భారత్ ? చైనా మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో చైనా అధ్యక్షుడు అభినందలు తెలుపడం గమనార్హం. జిన్‌పింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ ద్వారా అభినందనలు తెలిపారు. భారత్ ? చైనా ముఖ్యమైన పొరుగు దేశాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరుదేశాల సంబంధాలు స్థిరంగా, సుహృద్భావంగా ఉండాలని, మన బంధం.. ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు దోహదం కావాలన్నారు.

ఇరుదేశాల బంధం, శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పరస్పర విశ్వాసం, ఆచరణాత్మక సహకారం పెంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ముర్ముతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్నారు. అలాగే శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే సైతం ద్రౌపది ముర్ముకు అభినందనలు తెలిపారు. 'మీ నియామకం అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై విశ్వాసం, విశ్వాసానికి అతిపెద్ద నిదర్శనమన్నారు. సత్సంబంధాలను పెంపొందించేందుకు, బలోపేతం చేయడానికి ఉమ్మడి ప్రయత్నాలకు మీ నాయకత్వం కొత్త ప్రేరణ ఇస్తుందని, ఈ దిశలో క

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 25 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం పట్టెముల, శాత్రాజు పల్లి గ్రామాల్లో మరణించిన గుడిసె ఎల్లవ్వ,బాలుసాని లక్ష్మీ నర్సవ్వ చకిలం సత్తయ్య, రేగుల లచ్చయ్య, లింగం పెల్లి రాజనర్సయ్య వారి ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ ఛైర్మన్ తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి మనోధైర్యాన్నికల్పించారు . ఆయన వెంట గడ్డం హన్మాండ్లు,తుర్కాశి నగర్ సర్పంచ్ హుస్సేన్, ఫాజిల్ నగర్ ఉప సర్పంచ్ మంద మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మంద శ్రీనివాస్,యామ తిరుపతి, గుడిసె సదానందం, గుడిసె సుదర్శన్, దేవరాజ్, నర్సయ్య, దుర్గయ్య, రత్నాకర్ రెడ్డి, అనిల్, కిషన్, మిట్టపల్లి సతీష్ రెడ్డి, గుడిసె అనిల్, విక్నుర్తి సాయిగౌడ్ ఉన్నారు

ఫార్ములా స్టూడెంట్ నెదర్లాండ్స్ 2022 వద్ద విజేత

హైదరాబాద్, జులై 25: మరోమారు తమ సత్తా చాటుతూ బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్‌లోని భారతీయ విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫార్ములా స్టూడెంట్ నెదర్లాండ్స్ 2022 పోటీ (ఎఫ్ఎస్ఎన్)లో మూడవ స్థానంలో నిలిచారు. ఎం.ఏ.హెచ్.వై ఖూరీ అండ్ కో ఎల్ఎల్‌సీ సహకారంతో బిట్స్ దుబాయ్ మోటర్‌స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన 14 మంది భారతీయ విద్యార్థులతో కూడిన టీమ్ అల్ ఫర్సాన్, ఫార్ములా స్టూడెంట్ నెదర్లాండ్స్ 2022 కు మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా ప్రాంతాల నుంచి ఎన్నికైన ఒకే ఒక్క బృందం. బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్(బీపీడీసీ)లోని భారతీయ విద్యార్థులు కేవలం యుఏఈ మాత్రమే కాకుండా మొత్తం మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలకు ప్రాతినిధ్యం వహించారు. ఇక్కడ ప్రపంచ వ్యాప్తంగా పలు యూనివర్శిటీల నుంచి ఎన్నికైన 18 టీమ్‌లతో ఈ బృందం పోటీ పడింది. బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసన్ మడపుసి మాట్లాడుతూ "కెరీర్ మీద దృష్టి సారించి విద్యనందించడం వల్లనే మిగిలిన వారికి భిన్నంగా బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్ నిలుస్తుంది. ఎఫ్ఎస్ఎన్ లాంటి పోటీలతో మా విద్యార్థులు , వాస్తవ ప్రపంచపు వర్క్ అనుభవాన్ని గ్రాడ్యుయేషన్‌కు ముందుగానే పొందుతున్నారు. యూరోపియన్ మరియు అంతర్జాతీయ స్థాయిలో జరిగే అతిపెద్ద పోటీ ఎఫ్ఎస్ఎన్ . ఈ విజయం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము" అని అన్నారు. "ఎన్నో కష్టాలనెదుర్కొని ఈ విద్యార్థులు ప్రాజెక్టును సమయానికి పూర్తి చేశారు. ఈ విద్యార్థులలో ఇద్దరు తమ వేసవి ఇంటర్న్‌షిప్ చేస్తూ తమ ప్రణాళికలను గురించి చెప్పారు. వారిని మేము ప్రోత్సహించడంతో సవాల్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పాటుగా ఈ పోటీలో విజయం సాధించారు" అని అన్నారు. ఈ బృంద సభ్యుడు శోభల్ ఫిలిప్ రాయ్ మాట్లాడుతూ "ఈ కారును 9 నెలల పాటు ప్రణాళిక చేసి, తీర్చిదిద్దాము. మా టీమ్ మద్దతు అందించడంతో పాటుగా ఈ కారు అభివృద్ధిలో అణువణువూ తోడ్పడ్డారు. రాబోయే సంవత్సరాలలో మరిన్ని కార్లను అభివృద్ధి చేయనున్నాము. ఇవి పూర్తి పర్యావరణ అనుకూలంగా ఉంటాయి" అని అన్నారు.

మూడు రోజులు భారీ వర్షాలు.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

హైదరాబాద్, జులై 25: రాగల మూడు రోజులు తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

నిన్నటి ఆవర్తనం ఇవాళ కూడా ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతంలో స్థిరంగా కొనసాగుతూ సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఉంది. ఎత్తుకి వెళ్లే కొద్దీ దక్షిణ దిశ వైపుకి వంపు తిరిగి ఉన్నది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం ఉంటుందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

బుధవారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ.. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

ఆలయాల అభివృద్ధికి సహకారం : ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్ , జులై 25: ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని శ్రీ మదేలేశ్వర స్వామి ఆలయంలో మదేలేశ్వరస్వామి విగ్రహానికి ఎమ్మెల్యే దాసరి సొంత ఖర్చులతో వెండి కిరిటాన్ని బహుకరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవమైన మదేలేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రజకులతోపాటు అన్నివర్గాలకు తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందన్నారు.

ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు నాంపాని సరేష్, పోతాని పురుషోత్తం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్, రామ్మూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, అశోక్, జగదీష్, నర్సయ్య, సంపత్ కుమార్, వెన్నం రమేష్, సోమ శ్రీకాంత్, పల్లె మధు, తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం.

రాజన్న సిరిసిల్ల, జులై 25 (నేటినిజం ప్రతినిధి): కంటిపై పొరతో బాధపడుతూ చూపు మందగిస్తున్న నేపథ్యంలో ఆస్పత్రి వైద్య సేవ నిమిత్తం వచ్చిన వారికి వైద్యుల సూచన మేరకు శస్త్ర చికిత్సలు జరిపాము. నెలరోజుల క్రితం కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇందులో భాగంగా కైరు చంద్రవ్వ., తిప్పాపూర్, వేములవాడ, లక్కే లింగవ్వ.. కొరెం, బోయినపల్లి మండలం, వడ్ల శేఖర్.అన్నారం, మాచారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా, బైరి నారాయణ వేములవాడ, నాగి సుశీల శాత్రజ్ పల్లి వేములవాడ చెందిన వీరికి పోరను తొలగించి లెన్స్ ను అమర్చిన శస్త్ర చికిత్సలు విజయవంతం చేశాం. కంటి లో పొర పెరిగి చూపు మందగిస్తున్న వారికి ఉచితంగా శత్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాం. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, వైద్యాధికారి సంతోష్ చారి, కంటి వైద్య చికిత్స నిపుణులు మురళీకృష్ణ, రత్నమాల, కంటి వైద్య సహాయకులు రాజేందర్, నర్సింగం లు ఉన్నారు

దళితుల జీవితాల్లో వెలుగు నింపేది దళిత బంధు- బీరం హర్షవర్ధన్ రెడ్డి

మహబూబ్‌నగర్ జులై 25: దేశంలో దళితుల అభివృద్ధికి ఏ రాష్ట్రంలో దళిత బంధు లాంటి పథకాలు లేవని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. దళిత బంధు లాంటి పథకాన్ని రూపకల్పన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతగా దళిత బంధు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైర్ పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య ఉన్నారు.

నిరుపేద పేద కుటుంబాలకు పోలీస్ బాస్ ఆపన్నహస్తం

-అండగా ఉంటానని ధైర్యం చెప్పిన జిల్లా ఎస్పీ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జులై 25 (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్ మండలం బండలింగంపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందినా కొండాపురం శంకరయ్య భార్యా లక్ష్మి ఇద్దరు పిల్లలు భవిత(6 వ తరగతి),, 2.అక్షిత 5 వ తరగతి) అద్దె ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగిస్తుండగా శంకరయ్య మూడు సంవత్సరాల క్రితం పక్షవాతం తో బాధపడుతూ మృతి చెందాడు అప్పటి నుండి లక్ష్మి తన ఇద్దరి పిల్లలతో కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటుంది..తన ఇద్దరి పిల్లలను కుటుంబ పోషణ చూసుకుంటూ అపన్నాహస్తం కోసం ఎదురు చూస్తున్నది ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సోమవారం వారి గ్రామానికి వచ్చి వారితో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయంగా 25,000/- రూపాయలు అందించి అన్ని వేళలా అండగా పోలీస్ యంత్రాంగం ఉంటుందని చెప్పారుఅనంతరం అదే గ్రామానికి చెందిన కోమటి ఎల్లయ్య భార్య అనితా అనారోగ్యంతో మూడు సంవత్సరాల క్రితం మరణించారు..ఒక కొడుకు రామ్ చరణ్ ఉన్నాడు..

ఎల్లయ్య కొన్ని రోజుల క్రితం కూలి పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మిల్లర్ బోల్తా పడి కాలు విరిగింది .తీవ్ర మైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న శంకరయ్య కు వైద్య ఖర్చుల నిమిత్తం 25,000/- రూపాయలు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అందించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్, సి.ఐ మోగిలి,ఎస్.ఐ శేఖర్, గ్రామ సర్పంచ్ నర్సింహులు పాల్గొన్నారు..

అల్ఫోర్స్ గురుకులంలో బోనాల పండుగ సంబరాలు

-బోనమెత్తిన అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ , జులై 25: (నేటినిజం ప్రతినిధి): స్థానిక రేకుర్తిలోని అల్ఫోర్స్ గురుకుల విద్యాలయంలో ఆవరణలో సోమవారం అధ్యాత్మికతను పెంపొందించే విధంగా నిర్వహించినటబోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్రెడ్డి బోనమెత్తారు -ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరయ్యారు ప్రారంభానికి ముందు ఆయన శ్రీమహాంకాళి తల్లికి పూజా కార్యక్రమాన్ని ఘనవస్త్రంగా ఆచరించారు . ఈ సందర్భంగా నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో బోనాలకు ప్రత్యేకత ఉందని మరియు మతాలకతీతంగా వేడుకగా నిర్వహించుకుంటారని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండగ అత్యంత ఇష్టమైనదని మరియు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాల నుండి అవలంభింన్తున్న ఆచారం నేటికి కొనసాగించడం చాలా మంగళదాయకమైనవని చెప్పారు . మహిళలకు అత్యంత ఆరాధ్యమైన పండుగ

బోనాల పండుగ అని బోనాలను ఎత్తుకోవడం ద్వారా ఇండ్లల్లో ఆయురారోగ్యాలతో పాటు శుభఫలాలు సిద్ధిస్తాయని ఒక ప్రగాఢ విశ్వాసమని తెలిపారు . నేటికి చాలా ప్రాంతాల్లో బోనాలను చాలా పెద్దగా , ఘనంగా జరుపుకుంటారని తెలిపారు . బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా ఇతర దేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంతో వేడుకగా నిర్వహిస్తు ప్రేమ ఆప్యాయతలకు పర్యాయపదంగా నిలుస్తున్నదని చెప్పారు . మతాలకు అతీతంగా బోనాల ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని మరి అదే సాంప్రదాయాన్ని నేటికి కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రతిక అని తెలుపుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలల్లో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నారని మరియు సంస్కృతి సాంప్రాదాయాలకు విలువ కల్పిస్తున్నదని చెప్పారు . రాష్ట్ర రాజధాని అయిన హైద్రాబాద్లో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నవరివార సమేతంగా అందరు పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని చెప్పారు . పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా రెట్టింపు ఉత్సాహంతో ఆకాశమే హద్దుగా నిర్వహించడం జరుగుతున్నదని ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను ప్రకృతి సరిగ్గా ఉండాలని , వర్షాలు సకాలంలో కురువాలని మరియు ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వహిస్తారని తెలిపారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ తల్లి మైసమ్మ , పోచమ్మ - తెచ్చామమ్మ నీకు బోనం " , " బోనమే మా దైవం " నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి . సుమారు 80 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగవాతావరణాన్ని సృష్టించారు .ప్రత్యేకంగా పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలాఅబ్బురపరచాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

IN THE COURT OF HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
MVOP. NO.216 OF 2021

Between:
Tejavath Ajay
.....Petitioner
And
Nunavath Varnil & Another
..Respondents

To
R2-N. Dharnil Kumar
S/o. N. Narsingh Nayak
Aged: Major, Occ: Owner
R/o. H.No.1-10-62/3,
PL No.19, Sai Nagar Colony,
Kushaiguda, ECIL Post
Medchal District-500 062.
And also
R/o. Laxmpuram Village
Govindaraopet mandal.
Mulugu District,
Telangana-506 347

Please take notice that the above petitioner have filed the above OP for compensation against you and respondent No.2 several times notices were issued to you through court and RP but you have failed to receive the same the case is posted on the day of **01-08-2022** for your appearance, on that day you have to appear either personality or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OR THE COURT
M. SATHISH KUMAR
K. SRINIVAS REDDY
Advocates.
Cell: 8106275289

టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించిన ప్రెస్ క్లబ్ సభ్యులు..

రాజన్న సిరిసిల్ల, జులై 25 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని టి యు డబ్ల్యూ జిహెచ్143 ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ ఆవరణలో మొక్కలు నాటారు, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ లాయక్ పాషా ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తలతూగాలని కోరుకున్నారు. ఆయన జర్నలిస్టులకు విశేషమైన సేవలు అందించారు.

కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో ఎంతోమందికి వైద్య సహాయం అందేలా చూశారు. అది కాకుండా మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రెస్ అకాడమీ నుండి ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు.

చిన్న పెద్ద తేడా లేకుండా కలిసికట్టుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో పాటు పడ్డారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ ప్రతీ పౌరుడు తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యత గా స్వీకరించాలని సూచించారు. తన జన్మదినాన్ని పురస్కరించి శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి పాశం ఉపాధ్యక్షులు మొహమ్మద్ రఫీ, సీనియర్ జర్నలిస్టులు, తాహెర్ పాషా, మోకాళ్ల ఎల్లారెడ్డి, నరసన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ అలీ, ప్రవీణ్, ఆసీమ్, జిల్లా రమేష్, సందీప్, ప్రవీణ్, గంగాధర్, సంటి రాజేందర్, రమణ, బండి శ్రీకాంత్, బండి రజనీకాంత్, ఫోటోగ్రాఫర్ జింక శ్రీధర్ , హరీష్ జగన్, షబ్బీర్, శ్రీకాంత్, జితేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 86,270 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజామాబాద్, జులై 25: శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు 86,270 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నదని ప్రాజెక్టు ఏఈఈ నయనారెడ్డి తెలిపారు. ప్రాజెక్టు 18 వరద గేట్లు ఎత్తి దిగువ గోదావరిలోకి 74,952 క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091.00 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి 1087.60 అడుగుల (75.145 టీఎంసీలు) నీటి నిల్వ ఉందన్నారు.

బారాబంకీ లో పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే పై జరిగిన ఒకరోడ్డు దుర్ఘటన లో ప్రాణనష్టం వాటిల్లినందుకు సంతాపం తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 25: బారాబంకీ లో పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే పై జరిగిన ఒక రోడ్డు దుర్ఘటన లో ప్రాణనష్టం వాటిల్లినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన లో గాయపడిన వ్యక్తులు త్వరిత గతి న కోలుకోవాలంటూ ఆ ఈశ్వరుడి ని ఆయన ప్రార్థించారు. స్థానిక పాలన యంత్రాంగం చేతనైన అన్ని విధాలు గాను సహాయాన్ని అందిస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. "బారాబంకీ లో పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే పై జరిగిన దుర్ఘటన అత్యంత దుఃఖదాయకం గా ఉంది. ఈ ప్రమాదం లో ప్రాణాల ను కోల్పోయిన వ్యక్తుల కు నేను నా శోకాన్ని మరియు సంవేదన ను వ్యక్తం చేస్తున్నాను. దీనితో పాటు గా క్షతగాత్రులందరూ శీఘ్రం గా పునఃస్వస్థులు కావాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ లో స్థానిక పాలన యంత్రాంగం చేతనైన అన్ని విధాలు గాను సహాయాన్ని అందించడం లో తలమునకలుగా ఉంది." అని పేర్కొంది.

బాలల కవితా సంకలనానికి
కవితలకు ఆహ్వానం
విశ్వసాహితీ మరియు అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ సంయుక్తంగా
75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవం
పండుగ సందర్భంగా ప్రచురించదలచిన
బాలల కవితా సంకలనానికి
10-15 సం॥ వయసు బాల బాలికలనుండి
కవితలకు ఆహ్వానం
★ కవిత **10-15 లైన్లకు** మించరాదు
★ పేరు, క్లాస్, ఫోన్ నంబర్ మొదలైన వివరాలు
★ **9618895543** వాట్సాప్ నంబరుకు పంపవలెను.
ఆఖరు తేదీ: **25-7-2022**
ఆగష్టు రెండవ వారంలో ఈ కవితా సంకలనం ఆవిష్కరణ జరుగుతుంది
బాల కవులకు సర్టిఫికెట్, కవితల పుస్తకం ప్రదానం చేయడం జరుగుతుంది.
అధ్యక్షులు-కార్యవర్గ సభ్యులు
విశ్వసాహితి మరియు ఎ.బి.బి.యస్.యస్.
సాహితీ సాంస్కృతిక సంస్థలు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.